

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 2 ఆగస్టు 2024 15 పేజీలు


## అధికారులు కదిలారు..
# తాళం గదులను చూశారు..

- సూర్య కథనం ఎఫెక్ట్
- డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో విచారణ
- ఇప్పటికే పలుమార్లు హెచ్చరిక
- ఈసారైనా అర్హులకు దక్కేనా
- ఎదురు చూస్తున్న పేదలు



సూర్య ఎఫెక్ట్

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

తమకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఇల్లును తాము ఉండటం నామోషీగా భావిస్తున్న కొందరు ఇతరులకు



తాముంటున్న గదిని అద్దెకిచ్చి మరో ఇంటిలో అద్దెకుంటుండటం, ఇల్లు వచ్చినా తాళం వేసి ఇప్పటి వరకు అందులోకి రాకపోవడంతో సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో సూర్య సొంతిల్లు అద్దెకిచ్చి.. అద్దె ఇంటిలోకి పేరిట గురువారం కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన అధికారులు మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు చేరుకొని తాను వేసిన ఇళ్లను పరిశీలించి (మిగతా 2లో)



## వైద్యులు తమ విధులను
# కట్టుదిట్టంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- గర్భిణీ స్త్రీలకు మరింత మెరుగ్గా 102 సేవలు అందించాలి
- ఆసుపత్రి పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత..
- పెద్దపల్లి, గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ ఆసుపత్రులలో పని చేసే వైద్యులు తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, డ్యూటీ టైం లో పూర్తి స్థాయిలో ఆసుపత్రిలోనే ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం, గోదావరిఖని ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ ను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలు, 102 సర్వీస్ సేవలు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పౌష్టికాహారం, తీసుకోవాల్సిన (మిగతా 2లో)

## ఎట్టకేలకు డ్రైనేజీ పనులు ప్రారంభం..

- సూర్య కథనానికి స్పందన

సూర్య-పెద్దపల్లి టౌన్ 2లో..



సూర్య ఎఫెక్ట్

## వీధి కుక్కల దాడిలో వృద్ధురాలు మృతి

**సూర్య ముస్తాబాద్**

విధి కుక్కల దాడిలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండలములోనీ సేవాలల్ తండాలో చోటుచేసుకుంది.గ్రామస్తులుతెలిపిన వివరాల ప్రకారం సేవాలాల్ తండ గ్రామానికి చెందిన పిట్ల రాజ్యలక్ష్మి(75)అనే వృద్ధురాలు, ఒంటరిగా ఉంటున్న ఇంట్లో రాత్రి సమయములో విధి కుక్కలు దాడి చేసి చంపినాయనీ గ్రామస్తులు తెలిపారు. మృతురాలికి ముగ్గురు కొడుకులు,ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.



## సింగరేణిలో అధికారుల పదోన్నతులు కలిపిస్తారు...
# పోస్టింగ్ ఇవ్వరు! 2లో..

**సూర్య, సెంటినరీ కాలనీ**

- జాప్యంలో తాత్పర్యం ఏమిటి!
- అర్హులైన అధికారులు లేరా!
- అదనపు బాధ్యతలు అధికారులకు ఎందుకు?
- అధికారులు కొరత ఉందా అర్హులైన అధికారులు లేరా!

## పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన
# వాతావరణాన్ని అందించాలి

- పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి / రామడుగు**

పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు సంపూర్ణ సౌకర్యాలను కల్పించేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.గురువారం రామడుగు మండలం చిప్ప కుర్తి, వెంకట్రావు పల్లి(మిగతా 2లో)



# అధికారులు కదిలారు... తాళం గదులను చూశారు..

**(మొదటి పేజి తరువాయి)**

వివరాల సేకరించారు. ఇల్లిల్లూ తిరిగి వారికి సంబంధించిన ఇంటి పట్టా వివరాలను తెలుసుకున్నారు. గురువారం అధికారులు విచారణకు వస్తున్న విషయం తెలుసుకున్న కొందరు హుటా హుటిన తాళం వేసిన ఇండ్లకు చేరుకొని అధికారులను మభ్య పెట్టే ప్రయత్నం చేశారు. అధికారులు వచ్చేటప్పటికి ఒకరిద్దరూ తాళం వేసిన ఇంటిని వేరొకరికి అద్దె ఇచ్చినట్లు కాలనీవాసులు తెలపడం కొసమెరుపు. నిజమైన పేదలకు ఇవ్వాలని ఎవరెవరి ఇండ్లు అద్దెకిచ్చారో, ఎవరెవరు తాళం వేసి రావడం లేదో కాలనీవాసులు అధికారులకు చాటుగా చెప్పడం గమనార్హం. గతంలో పలుమార్లు విచారణ చేసి తూతూ మంత్రంగా హెచ్చరిక చేసి పోయారు. ఈసారైనా ఖచ్చితమైన చర్యలుంటాయా అనేది అనుమానస్పదంగా మారింది. కానీ ఉన్నతాధికారులు దీన్ని సీరియస్ గా పరిగణించి వాస్తవ నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిసింది. దీంతో మధ్యవర్తుల సాయంతో లబ్ధి పొందినవారు పైరవీలు మొదలు పెట్టినట్లు సమాచారం.

# సింగరేణిలో అధికారుల పదోన్నతులు కలిపిస్తారు... పోస్టింగ్ ఇవ్వరు!

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో అధికారుల పదోన్నతులపై నిరసన జ్వాలలు వెలువడుతున్నాయి. 130 సంవత్సరాలకు పైబడిన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలు ఎంతో మంది అధికారులు పదోన్నతులు పొంది వివిధ విభాగాలలో తమ సక్సెస్ రేట్ ను చూపించారు. దీనికి తోడు బొగ్గు ఉత్పత్తిలో అధికారులే కీలకంగా మారుతున్నారు. ప్రతినిత్యం భూగర్భ గనుల్లో,ఓపెన్ కాస్ట్ లలో రక్షణపై దృష్టి సారిస్తూ బొగ్గు ఉత్పత్తికి పూర్తిగా అధికారులు సహకరిస్తున్నారు. ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా సింగరేణిలో అధికారుల పదోన్నతులు కల్పించకుండా, అదనపు బాధ్యతలు ఇతర అధికారులకు అప్పగిస్తున్నారు. ఈ క్రమంలో సింగరేణిలో అధికారుల కొరత ఉందా! లేదా! అర్హులైన అధికారులు ఉన్నారా! అనే ఆలోచనలో అధికారులు మదనపడుతున్నారు. ఇప్పటికే ఎన్నో కీలకమైన పోస్టులు ఖాళీ ఉండగా వాటిని భర్తీ చేయకపోవడంతో పాటు, అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నారు. అసలే భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ లలో ఉద్యోగం చేయడం అంటే కత్తి మీద సాము లాంటిది అని చెప్పవచ్చు. సింగరేణి సంస్థ మిగతా సంస్థలతో పోలిస్తే విభిన్నంగా ఉంటుంది. ప్రతినిత్యం రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి తీయవలసి ఉంటుంది. ఉన్న పని సక్రమంగా చేయాలంటే ఒక అధికారికి ఆ బాధ్యత ఎక్కువ అని చెప్పవచ్చు. కానీ యాజమాన్యం మాత్రం కొందరు అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నారు. కీలకమైన పోస్టుల్లో కూడా అదనపు బాధ్యతలు అప్పగించడం సరికాదని కొందరు అధికారులు అభిప్రాయపడుతున్నారు. సేఫ్టీ, ఎక్స్ ప్లోజివ్, ఎన్విరాన్మెంట్, క్వాలిటీ, సెక్యూరిటీ, అప్మేల్, మార్కెటింగ్, ఎస్. టి.పి.పి,ట్రాన్స్పోర్ట్ వంటి జీఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎస్.ఓ.టూ డైరెక్టర్(పీ పీ), ఎల్లందు ఏ.ఎస్.ఓ, శ్రీరాంపూర్ ఎస్.ఓ. టు. జీఎం, వకిల్ పల్లె ఏజెంట్, ఆర్జీ–2 ఏ.ఎస్.ఓ, బెల్లంపల్లి ఏరియా ఇంజనీర్, మణుగూరు ఏరియా ఇంజనీర్ వంటి పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిసింది. ఇలా అనేక శాఖలో అధికారుల ను భర్తీ చేయడం లో తాత్పర్యం ఏమిటనేది సింగరేణిలో ప్రశ్నార్థకంగా మారింది. అధికారులందరికీ పదోన్నతులు కల్పిస్తూ లిస్టులు తయారు చేయడమే తప్ప, వారికి అందులో ప్రవేశం ఎందుకు కల్పించడం లేదనేది అర్థం కావడం లేదని అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఒక ఉన్నతాధికారికి స్థాన చలనం కల్పించి, మరో అధికారికి పోస్టింగ్ ఆర్డర్ ఇస్తే అక్కడ వివాదం చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఆ వివాదం పరిష్కరించడంలో యజమాన్యం చొరవ చూపకపోవడంతో అధికారులందరూ ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. ఖాళీగా ఉన్న పోస్టులో అదనపు బాధ్యతలు అప్పగించడంలో రాజకీయ ఒత్తిడి ఏమైనా ఉందా! అనేది ప్రశ్న గా మిగిలిపోతుంది. ఇప్పటికైనా సీఅండ్ఎండీ చొరవ చూపి ఈ సమస్య తీవ్రం కాకముందే అన్ని పోస్టులను భర్తీ చేయాలని అధికారులు గుసగుసలాడుకుంటున్నారు.

# వైద్యులు తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**(మొదటి పేజి తరువాయి)**

మందుల పై ఫాలో అప్ చేస్తున్నారా వంటి పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే ఔట్ పేషెంట్లు వైద్యులను కలిసి, అవసరమైన పరీక్షలు చేయించుకుని మందులు తీసుకుని త్వరగా వెళ్ళె విధంగా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో లేబర్ వార్డ్, ఆపరేషన్ థియేటర్ , జనరల్ వార్డులకు కేటాయించిన వైద్యులు సదరు విధులు నిర్వహించిన తర్వాత ఔట్ పేషంట్ల ను కూడా చూడాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన గర్భిణీ స్త్రీలు ప్రైవేట్ కు వెళ్లే అవసరం, అవకాశం కల్పించ వద్దని, ప్రభుత్వ రంగంలో అత్యధిక ప్రసవాలు జరిగే విధంగా చూడాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అందించే 102 అమ్మ ఒడి వాహన సేవలను మరింత మెరుగ్గా అందించాలని అన్నారు. ఆసుపత్రిలో ప్రత్యేక నవ జాతు శిశువు సంరక్షణ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. కొత్తగా పుట్టిన శిశువు అవసరమైన ప్రత్యేక మందుల జాబితా అందిస్తే వాటిని సిద్ధం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న టిఫా స్కానింగ్ యంత్రాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, అవసరమైన ప్రతి గర్భిణీ మహిళకు తప్పనిసరిగా టిఫా స్కానింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో గైనకాలజిస్టులు, చిన్నపిల్లల వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, డ్యూటీ పీరియడ్ లో పూర్తి స్థాయిలో ఆసుపత్రిలోనే అందుబాటులో ఉండా లని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలు, ప్రాంగణం పరిశుభ్రంగా ఉండాలని, పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఎంసిహెచ్ పారిశుధ్య నిర్వహణ పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ సంబంధిత కాంట్రాక్టర్ కు వెంటనే నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గోదావరిఖని లోని ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ పరిశీలించారు . ఆసుపత్రిలోని జనరేటర్ మరమ్మత్తు, ఆసుపత్రిలో అవసరమైన రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ టిఎస్ఎంఐడిసి అధికారులకు సూచించారు. ఆస్పత్రి వద్ద నిర్మించిన అదనపు పడకల బ్లాక్ కు నీటి సమస్య పరిష్కారానికి ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలోని ప్రతి వార్డును తనిఖీ చేసిన కలెక్టర్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ తనిఖీలలో గోదావరిఖని ఏరియా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, పెద్దపల్లి సివిల్ సర్జన్ డాక్టర్ శ్రీధర్ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ రవీందర్ ,నర్సింగ్ సూపర్డెంట్, క్వాలిటీ మేనేజర్ అనిల్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలి

**(మొదటి పేజి తరువాయి)**

గ్రామాలలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించడంతో పాటు మొక్కలను నాటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సౌకర్యాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు వీలుగా సంపూర్ణ సౌకర్యాలను కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాల్లో ఎక్కడ చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు గాని లేకుండా చూసుకోవాలని. తరగతి గదిలో గాలి వెలుతురు బాగా ఉండాలని, అవసరమైన గదులలో అదనంగా లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం పాఠశాలలో గ్రంథాలయం, తరగతి గదులలోని విద్యార్థులను పలకరిస్తూ, వారి పాఠాలను గురించి అడిగి తెలుసుకోవడంతో



పాటు వారి పుస్తకాలలో నుండి పలు ప్రశ్నలను వేస్తూ వాటిని చదవడం, వ్రాయడంలో విద్యార్థులు ఎదుర్కొనే సందేహాలను కూడా నివృత్తి చేశారు. విద్యార్థులకు ఇంగ్లీష్ లో వ్రాయడం, చదవడంలో ఇబ్బందులు ఎదురు కాకుండా స్మార్ట్ ఫోన్ లో వర్డ్ వెబ్ లాంటి వాటిని వాడుకోవాలని సూచించారు. పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల తరగతి గదిని సందర్శించి అక్కడి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. అంతకుముందు రామడుగు రైతు వేదిక వద్ద గల నర్సరీని పరిశీలించి, చిప్పకుర్తి, వెంకట్రావ్ పల్లి గ్రామాలలో 75వ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించడంతో పాటు మొక్కలను కూడా నాటారు మొక్కలను సంరక్షించే చర్యలను చేపట్టాలని సూచించారు. కేవలం పండ్ల మొక్కలను మాత్రమే కాకుండా వివిధ రకాల పూల మొక్క లను సైతం నాటాలన్నారు. అనంతరం గాయత్రి పంప్ హౌస్ ద్వారా జరిగే నీటి విడుదలను పరిశీలించి, స్టడీ టూర్ లకు వెళ్లే విద్యార్థలను ఆహ్వానించి వారికి నీటి పంపిణీ గురించిన విషయాలను తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, తహసీల్దార్ భాస్కర్, ఎంపిడిఓ రాజేశ్వరి, మండల విద్యాధికారి వేణు కుమార్, హెచ్.ఎమ్. పద్మజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా మంచిర్యాల చౌరస్తా వద్ద గల లోకల్ ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్ లు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ ల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని సంవత్సరానికి పన్నెండు వేల రూపాయలు ఇచ్చే విధంగా హామీ ఇవ్వడమైనదని త్వరలో హామీ నెరవేర్చుతుందని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చుతూ పొరపాటున ఆటోలలో మరచిపోయిన విలువైన వస్తువులను తిరిగి వారికి అందించడం ఆటో డ్రైవర్ లకు ఉన్న గొప్పగుణం అని నరేందర్ రెడ్డి అన్నారు. మద్దెల మల్లేశం అనే ఆటో డ్రైవర్ తన ఆటోలో మరచిపోయిన ఇరవై వేల రూపాయలు ఉన్న పర్సును ప్రయాణికుడికి అందించినందుకు సుడా చైర్మన్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ ల సంఘం జిల్లా అధ్యక్షుడు చలిమెల రామచంద్రం,కాడే రఘుపతి,డి జితేందర్,ఎండి చాంద్,దండి రవీందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,మిరాజ్,కీర్తి కుమార్,మామిడి సత్యనారాయణ రెడ్డి,ఇమ్రాన్,మహాలక్ష్మి,కిరణ్ రెడ్డి,మాచర్ల సతీష్ పాల్గొన్నారు.



## కొత్తపల్లి పట్టణంలో ఎస్ వి ఎన్ పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**సూర్య కొత్తపెల్లి**

కొత్తపెల్లి పట్టణంలో ఎస్వీఎన్ పాఠశాలలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల వేషధారణ ఆకట్టుకున్నది. బోనాలు సంస్కృతి సంప్రదాయాలకు తెలంగాణలో అద్దం పడతాయని పాఠశాల చైర్మన్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోగ భీమయ్య , ఉపాధ్యాయులు, పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు డ్రైనేజీ పనులు ప్రారంభం..

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి పట్టణంలో సుభాష్ నగర్ చౌరస్తా స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంగా డ్రైనేజీ కోసం త్రవ్వి పనులు పూర్తి చేయకుండా అలాగే వదిలేశారు. అసంపూర్తిగా డ్రైనేజీ పనులు అనే కథనానికి స్పందన లభించింది. ఎట్టకేలకు మున్సిపల్ అధికారులు పనులు ప్రారంభించారు.

## బిసిల సమస్యల సాధనకై ఆగస్టు 6న ఛలో ఢిల్లీ

**సూర్య, వీణవంక**

బిసి సమస్యల సాధనకై ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆగస్టు 6 న బిసి సమస్యల సాధనకై హలో బిసి, ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయగలరని వీణవంక మండలం బీసీ మండల యువజన సంఘం అధ్యక్షులు మద్దుల ప్రశాంత్ పటేల్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బిసి కుల గణన చేసి చట్టసభల్లో ఓబిసి లకు 50 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఆగస్టు 6న ఛలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రావణ్, రాజేష్, విష్ణు, వంశీ, అజయ్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

**- తెలంగాణలో ముందుగా వర్గీకరణకు ముఖ్యమంత్రి కృషి - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఎస్సీ వర్గీకరణ పేరుతో మాదిగ సోదరులను ఇన్నాళ్లు బీఆర్ఎస్ మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. గురువారం మీడియాకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్షనీయమని, ఈ తీర్పును స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు.ఏబిసిడి వర్గీకరణ ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణలో మొట్టమొదల అమలు చేస్తామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించడం అభినందనీ యమని తెలిపారు.ఇప్పటికే ప్రకటించిన ఉద్యోగాల్లో అమలు చేస్తామని తెలుపడం దీంతో పాటు అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం మంచి నిర్ణయమని పేర్కొన్నారు. మాదిగ సోదరులకు న్యాయం చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు.వర్గీకరణ పేరుతో మాదిగ సోదరులను బీఆర్ఎస్ మోసం చేసిందని విమర్శించారు.గతంలో మాదిగ ఉప కులాల వర్గీకరణ కోసం ఆ సమయంలో ఎమ్మెల్యేగా ఉన్న, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను శాసనసభ నుంచి బీఆర్ఎస్ బహిష్కరించిందని పేర్కొన్నారు.ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి శాసనసభలో ప్రకటించారని చెప్పారు. వర్గీకరణ కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని చెప్పి మాదిగ సోదరులను బీఆర్ఎస్ ఇబ్బందులు పాలు చేసిందని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ్మా నరసింహ నేతృత్వంలో ఎమ్మెల్యేల బృందం, అడ్వకేట్ జనరల్ ను ఢిల్లీకి పంపించిందని తెలిపారు. న్యాయ కోవిదులతో మాట్లాడి సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేసిందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వ పోరాట ఫలితంగానే సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పునిచ్చిందని పేర్కొన్నారు. మాదిగ సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా న్యాయం చేస్తుందని వెలిచాల రాజేందర్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులకు యస్.ఓ.యఫ్ అంతర్జాతీయ జనరల్ నాలెడ్జ్ ఒలంపియాడ్లో నగదు బహుమతులు

**సూర్య కొత్తపల్లి**



సామాజిక అవగాహన విద్యార్థులకు చాలా అవసరమని మరియు వివిధ విషయాల పట్ల పట్టు సాధించ వచ్చని తద్వారా ముందంజలో ఉండగలు గుతామని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు . కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థులకు అంతర్జాతీయ జనరల్ నాలెడ్జ్ ఒలంపియాడ్ మెడల్స్, నగదు బహుమతులు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వివిధ పోటీపరిక్షల గూర్చి కనీస అవగాహన ఉండాలని తద్వారా వారికి సమాజంలో సముచిత స్థానంతో గుర్తింపు లభిస్తుందని చెప్పారు. అదే కోణంలో గతఏడాది సెప్టెంబర్లో ప్రముఖ పోటీ పరిక్షల సంస్థ అయిన యస్.ఓ.యఫ్ వారు నిర్వహించినటువంటి జనరల్ నాలెడ్జ్, సోషల్ ఒలంపియాడ్లో చాలా అద్భుతమైన ప్రదర్శన కనబరచడంతో నగదు బహుమతులను సాధించుకున్నారని చెప్పారు. డి. స్తుతి, 8వ తరగతి, రూ.500/- నగదు బహుమతి, బి. యశ్వంత్ క్రిష్ణ 9వ తరగతి రూ. 500/- నగదు బహుమతి, మాజ్ హుసేన్, 9వ తరగతి రూ. 500/- నగదు బహుమతి , బి. కార్తికేయ, 5వ తరగతి అంతర్జాతీయ సోషల్డీన్ ఒలంపియాడ్లో రూ.500/- నగదు బహుమతులు గెలుపొందారని చెప్పారు. అత్యుత్తమ బహుమతులు సాధించడం పట్ల విజేతలకు పుష్పగుచ్ఛాలతో పాటు ప్రశంస పత్రాలను అందచేసి భవిష్యత్లో మరిన్ని ఆదర్శనీయమైన ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విప్లవ పోరాట వీరుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు**

**సూర్య కరీంనగర్ టౌన్**



కామ్రేడ్ కచం కృష్ణమూర్తి 18వ వర్ధంతి సందర్భంగా గురువారం కరీంనగర్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వడ్ల రాజు మాట్లాడుతూ ప్యూడల్ వ్యవస్థ. బానిస వ్యవస్థకు వ్యతిరేకంగా. భూస్వాములు, దేశ్ ముకుల పెత్తందారి తనానికి వ్యతిరేకంగా గ్రామాలలో ప్రజల్ని చైతన్య పరిచి అడవుల్లో దళాలను నడిపి భూ పోరాటాలు నిర్వహించి సంఘాన్ని గ్రామ గ్రామాన నిర్మించి పదివేల గ్రామాలకు విముక్తి కలిగించడంలో 10 లక్షల ఎకరాల భూమిని పంచడంలో కృషిచేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనేక కూలి భూమి కులవివక్ష వ్యతిరేకంగా పోరాటాలలో నాయకత్వం వహించి ముందుండి నడిపిన అలుపెరుగని విప్లవ పోరాట వీరుడు కామ్రేడ్ కృష్ణమూర్తి ఇతనికి ఇవే 18వ వర్ధంతి విప్లవ జోహార్లు తెలియజేస్తున్నాం ఆయన అడుగుజాడలో నడిచి రాబోయే రోజుల్లో భూమి పంచాలి కూలి పెంచాలని నినాదంతో ముందు నడుస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయకంది శ్రీనివాస్, వంగల శ్రీనివాస్ రెడ్డి,బాబు రెడ్డి, రాములు,ఎల్లయ్య పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తీసుకు రావడం హర్షదాయకం

**సూర్య తిమ్మాపూర్**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా స్కిల్స్ యూన్వార్సిటీ అసెంబ్లీ లో సుదీర్ఘంగా చర్చ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నిరుద్యోగ యూవత కు స్కిల్ డెవలప్మెంట్ యూన్వార్సిటీ పెట్టడం నిరుద్యోగ యూవతకు ఎంతో మేలు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు రావుల శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుచు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.యువత చెడు అలువట్లకు బానిస కాకుండా ఈ స్కిల్ డెవలప్మెంట్ నిరుద్యోగులు నేర్చుకో కోవడం వల్ల ఉద్యోగం కాని వారి కళ్ళపై వారు నిలబడుతారని గత పది సంవత్చారా ల కాలంలోతెరాస పాలన లో యూవత కు ఎలాంటి ఉద్యోగాలు, స్కిల్ డెవలప్మెంట్స్ ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే వారు ఇచ్చిన స్ఫూర్తి నిపులను తయారుచేసిందని,స్కిల్ డెవలప్మెంట్ తేవడం జరిగిందని నైపుణ్యత కేంద్రాలను పెట్టి యువతకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, భారతదేశంలో స్కిల్ డెవలప్మెంట్ నైపుణ్యత కేంద్రాలు పెట్టి నేర్చుకున్న వ్యక్తులలో తెలుగు ప్రజలు కంప్యూటర్ పరిజ్ఞానంలో సాఫ్ట్వేర్లుగా నేర్చుకొని ప్రపంచంలోనే సీఈవోలుగా ఉన్నారని , స్కిల్ డెవలప్మెంట్ నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా డెవలప్మెంట్స్ యూనివర్సిటీ తేవడం చాలా ఆనందదాయకమైనదాని హర్షం వ్యక్తం చేస్తున్నామని ముఖ్యమంత్రి మంత్రివర్గానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## సిఎం బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన

**- ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అసెంబ్లీ సమావేశం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, భారత రాష్ట్ర సమితి నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ లో నిరసన కార్యక్రమం సీఎం దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, బీ.ఆర్.ఎస్.పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్, బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు బొంకూరి మోహన్ , కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, బీ.ఆర్.ఎస్. పార్టీ కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కొత్తపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీని వాస్, డివిజన్ అధ్యక్షులు,బీ.ఆర్.ఎస్. పార్టీ డివిజన్ ఇన్చార్జులు, బీ.ఆర్.ఎస్. పార్టీ ప్రజా ప్రతినిధులు,బీ.ఆర్.ఎస్.పార్టీ ప్రతినిధులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, అనుబంధ కమిటీల ప్రతినిధులు, బీ.ఆర్.ఎస్.పార్టీనాయకులు,పార్టీకార్యకర్తలు,బీ.ఆర్.ఎస్.పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ బాలికల ఇ-టెక్నో స్కూల్లో స్ఫూర్తిదాయకంగా డెంగ్యూ అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆరోగ్యకరమైన జీవనంతో చాలా చక్కటి ఫలితాలు సాధించవచ్చని, కార్యకలపాలు చాలా ఉషారుగా నిర్వర్తించగల్గుతామని అల్ఫోర్స్ విద్యాసం స్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు . స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ బాలికల ఇ-టెక్నో స్కూల్ లో సైన్స్ విభాగం ఉపాధ్యాయులచే డెంగ్యూ పట్ల అవగాహన కల్పించడానికి నిర్వహించినటువంటి సదస్సు, పోస్టర్ అవిష్కరణకై ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం చక్కగా ఉంటేనే మన రోజు వారి పనులను ఎటువంటి అడ్డంకుల లేకుండా చేయగల్గుతామని చెప్పారు. డెంగ్యూ చాలా భయంకరమైనదని, ప్రాణహాని కల్గిస్తుందని తెలుపుతూ ఈ వ్యాధి సోకినవారు సరైన వైద్యం తీసుకోవాలని సలహా ఇచ్చారు. చాలా మందికి అవగాహనలేమితో ప్రాణాలను సైతం కోల్పోతున్నారని అవేదన వ్యక్తం చేసారు. ఈ వ్యాధికి చాలా లక్షణాలు ఉన్నాయని ఏ లక్షణం ఏర్పడ్డా ఎటువంటి ఆలస్యం లేకుండా డాక్టర్ని సంప్రదించి తగిన పరీక్షలు చేయిం చుకొని మందులు వాడాలని చెప్పారు. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మరియు పరిశుభ్రమైన నీరును త్రాగాలని చెప్పారు. మన దేశంలో ఈ వ్యాధిని అరికట్టడానికై చాలా ప్రణాళికలు రూపొందించి విజయవంతంగా అమలు పరుస్తున్నారని చెప్పారు. ఎటువంటి భయాందోళనకు గురికాకుండా వైద్యుల సలహ మేరకు మందులను వాడాలనిచెప్పారు.చాలా చక్కటి వాతావరణాన్ని ఎప్పటికప్పుడు ఉండేటట్టుగా చూసుకోవాలని చెప్పారు. సమావేశంలో దృశ్యమాలికల ద్వారా చాలా అవగాహన కల్పించి పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్ కార్మికులు సమ్మెను జయప్రదం చేయండి

**-ఆగస్టు -02 నుండి సమ్మె ప్రారంభం**

**- TUCC కరీంనగర్ జిల్లా కమిటీ**

**సూర్య కరీంనగర్ టౌన్**



ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ , ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ ఒక్క పత్రిక ప్రకటన విడుదల చేశారు. కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. పెండింగ్ లో ఉన్న కార్మికుల 3నెలల జీతాలు చెల్లించాలని, %జూఖీ% డబ్బులు కార్మికుల ఖాతాలో జామచేయాలి, %జుూ×% సౌకర్యం కల్పించాలి, కార్మికులకు ఐడి కార్డులు ఇవ్వాల, కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర సమస్యలపై అనేక సార్లు ఏజెల్ సంస్థ యజమానియానికి, ప్రభుత్వాస్పటల్ సూపర్డెంట్ కి, దరఖాస్థులు పెట్టమని తెలిపారు. పై సమస్యలు పరిష్కరించాకుంటే సమ్మెలోకి పోతామణి కూడా సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తప్పని పరిస్థితులలో కార్మికులందరూ ఆగస్టు -02 నుండి సమ్మెకు పోతున్నట్లు తెలిపారు.

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మానకొండూరు శాసనసభ్యులు

**సూర్య తిమ్మాపూర్**



మాదిగ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఈ తీర్పు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక అడ్వకేట్ నీ ఏర్పాటు చేసి వర్గీకరణ కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి దామోదర రాజనర్సింహా మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ ధన్యవాదములు తెలిపినారు.

## కుర్మ సంఘం ఆధ్వర్యంలో ఏఎంసి డైరెక్టర్ కు సన్మానం

**సూర్య చొప్పదండి**

చొప్పదండి జువ్వాడి చొక్కా రావు వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన కురుమ కులస్తుడు గోస్కుల కొమురెల్లిని గురువారం కురుమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు.భవిష్యత్ లో మరింత ఉన్నత స్థానంలో ఉండాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కురుమ యువజన సంఘం అధ్యక్షులు జిట్ట కుమార్, కురుమ సంఘం ఉపాధ్యక్షులు గుంటి రాజయ్య, బైర తిరుపతి, బండారి బీరయ్య, బైర కనకయ్య, గుంటి సంపత్, అమరగొండ శ్రీనివాస్, నిట్టు శ్రీనివాస్, బండారి రాయుడు, బైర కుమార్, బైర ఓదెలు, కచ్చు శ్రీనివాస్, కురుమ కులస్తులు, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.






సూర్య
www.suryaa.com




# ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ–3 డివిజన్ ఓసీపీ–2 ప్రాజెక్ట్ లో ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి యూనియన్ అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై.వి.రావు,సెంట్రల్ సెక్రటరీ జూపాక రామ్ చందర్ లు అన్నారు. ఓసీపీ–2 ప్రాజెక్ట్ లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ కి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మైనింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వారికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. గత ఆర్థిక సంవత్సరం ముగిసి నాలుగు నెలలు అవుతున్న వాస్తవ లాభాలను ప్రకటించలేదని అన్నారు. అలాగే వచ్చిన లాభాల్లో 35 శాతం వాటాను కార్మికులకు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం పత్రం రాగానే స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించి పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది. అలాగే ఈపి ఆపరేటర్ల కు రావాల్సిన ప్రమోషన్ల విషయం కూడా త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగిందని, ముఖ్యంగా గత రెండు సంవత్సరాలుగా వర్షాకాలం రాగానే కార్మికులు పలు విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రెస్ట్ హాల్, బాక్సులు బురద నీటిలో మునిగిపోవడం వలన వారు ఎదుర్కొంటున్న సమస్యపై యాజమాన్యంతో మాట్లాడడం జరిగింది. యుద్ధ ప్రాతిపదికన రెస్ట్ హాల్ మరియు కార్మికుల బాక్సులను వేరే చోటికి తరలించాలని డిమాండ్ చేశారు. అలాగే తాగునీరు కూడా కలుషితం కాకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కె.సంపత్, ఫిట్ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సాదిక్, రాజు, డెలిగేట్స్ సురేందర్, రాజయ్య, వెంకటస్వామి, శ్రీనివాస్, పోశం, నరేష్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## 'ఖని' ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న జనరేటర్ మరమ్మత్తు, ఆసుపత్రిలో అవసరమైన రిన్నోవేషన్ పనులకు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ టిఎస్ఎంఐడిసి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి వద్ద నిర్మించిన అదనపు పడకల బ్లాక్ కు మంచినీటి సమస్యను పరిష్కరించే ందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలోని ప్రతి వార్డును తనిఖీ చేసిన కలెక్టర్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట గోదావరిఖని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ఇతర వైద్యులు ఉన్నారు.

## వైద్యుడిపై హత్య ప్రయత్నం హేయ మైన చర్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడిపైన హత్య ప్రయత్నం చేయడం హేయ మైన చర్య అని ఎంతటి వారైనా దాడి చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు.కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడిగా పని చేస్తున్న డాక్టర్ మహేందర్ విధులు ముగించుకుని తన ఇంటికి వెళ్తుండగా దుండగులు డాక్టర్ మహేందర్ పై ఇనుప రాడ్లతో విచక్షణ రహితంగా దాడి చేసి హత్య ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం పోలీసులు దాడి చేసిన దుండగులను గుర్తించి ఎంతటి వారైనా కఠిన శిక్ష పడేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అడేపు రాజు, ఎండి ఇబ్రహీం, తూ ఒడ్ల రాజయ్య,నూనెటి కుమార్ యాదవ్, ధర్మల రవి, తూండ్ల రాజయ్య,కుమార్ తదితరులు ఉన్నారు.

## రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

**సూర్య-పెద్దపల్లి టౌన్**

ఎస్సీ , ఎస్టీ రిజేష్వన్ల వర్గీకరణ సమర్థ నీయమని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ తెలిపారు. 30 సంవత్సరాల మాదిగ,మాదిగ ఉప కులాల నిరీక్షణ ఫలించిందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో నేటి జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లను అమలు చేయవలసిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఉందన్నారు. వర్గీకరణ పోరులో అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగం మరువ లేనిదని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో వర్గీకరణకు అనుకూలంగా మోత్కుపల్లి నర్సింహులు అన్న చేసిన సాహసం ఎంతో గొప్పదని అన్నారు. సామాజిక, విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో మాదిగలు, మాదిగ ఉప కులాలకు జరుగుతున్న అన్యాయాలకు ఎస్సీ వర్గీకరణ ఒక్కటే సాధ్యమని గుర్తెరిగి గత 30 సంవత్సరాలుగా సుదీర్ఘంగా జరిగిన వర్గీకరణ ఉద్యమానికి సుప్రీం తీర్పుతో ఊరట లభించిందని పేర్కొన్నారు. సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మాదిగ, మాదిగ ఉపకులాల ఆత్మ గౌరవాన్ని పెంచిందని, ఎన్నో సంవత్సరాలుగా విద్య ఉద్యోగ రంగాల్లో వెనుకబడి పోతున్న మాదిగ, మాదిగ ఉప కులాల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఈ తీర్పు దోహద పడుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

## ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య మంథని**



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎం ఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని మంథని మండలం అరేంద గ్రామానికి చెందిన బిబ్బేర రాజయ్య కి రూ 1,25,000 వేల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి చెక్కు అందజేశారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

**సూర్య ఓదెల**



ఓదెల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో పరిసరాల పరిశుభ్రత ,సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏసుదాస్ అధ్యక్షతన డిపిఆర్ఓ పెద్దపల్లి కళాకారుల బృందంతో పాటలు, సందేశం సూపర్ నిర్వహించారు. దోమలు ,ఈగల నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు శక్తి పెంపొందించు కొనుటకు తీసుకోవాల్సిన ఆహారం ,మొక్కల పెంపకం యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు రాయితీ కల్పించాలి

**- అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలి**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి వినతి పత్రం అందజేత**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ప్రైవేట్ విద్యాసంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని, జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇళ్ల స్థలాలు అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టి డబ్ల్యూ జె ఎఫ్ ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోగుల విజయ్ కుమార్, సుంక మహేష్ లు అన్నారు.గురువారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టి డబ్ల్యూ జె ఎఫ్ )జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో వేరు వేరుగా వినతి పత్రాలు అందిం చారు.ఈ సందర్బంగా టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా,అధ్యక్ష కార్యదర్శులు పోగు ల విజయ్ కుమార్, సుంక మహేష్ లు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆర్థికంగా అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నారని అన్నారు.వచ్చిరాని జీతాలతో జీవి తాన్ని నెట్టుకొచ్చే పరిస్థితుల్లో పిల్లల ఫీజులు, పుస్తకాలు, బట్టలు, ఆరోగ్య, సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ కిరాయిలు కట్టలేక సమస్యలు మరిం త భారం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాలన్నారు.ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు రాయితీ అందించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు అందించి అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేసే విధంగా కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా నాయకులు ఫణి సుదర్శన్,మారం తిరుపతిరెడ్డి, షాబీర్ పాషా, సబ్బు సతీష్, చంద్రమౌళి లు పాల్గొన్నారు.

## అఖిల భారత ఓబిసి జాతీయ 9వ మహాసభను విజయవంతం చేయండి

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**సూర్య మంథని**



మంథని పట్టణంలోని రాజాగృహ లో నిర్వహించిన కార్యక్రమంలో పంజాబ్ రాష్ట్రం అమృత్ సర్ లోని ద గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ హాల్ లో నిర్వహించే అఖిల భారత జాతీయ ఓబిసి 9వ మహాసభ (చలో అమృత్ సర్) కరపత్రాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధు ఆవిష్కరించారు. బీసీలందరూ ఈ మహాసభలో పాల్గొని విజయవంతం చేయాలని పుట్ట మధుకర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రాంకుమార్, జిల్లా అధికార ప్రతినిధి ఇందారం మల్లయ్య ,యువజన మండలాధ్యక్షుడు తోట రాజ్ కుమార్, దుస సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆర్మీ శిక్షణ పొందండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఉచిత ఆర్మీ శిక్షణ యువకులకు ఇవ్వడం జరుగుతుందని కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ కుక్క కుమార్ (ఇన్స్పెక్టర్ )తెలిపారు. త్వరలో జరగబోయే ఆర్మీ అగ్ని వీర్ ఎస్ ఎస్ సి జిడి కోసం శిక్షణ మంచిర్యాల జిల్లా సీసీ కార్నర్ వద్ద అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. నిరుపేద అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేకుండా ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తన శిక్షణలో ఎంతో మంది ఆర్మీ మరియు ఇతరత్ర దాంట్లో శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించారని అన్నారు. క్రీడల్లో సైతం అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను అందిస్తున్నామని అన్నారు. ఆసక్తి కలవారు ఫోన్ నెంబర్ 7702115889 కి సంప్రదించాలని తెలిపారు.

## అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని మొదటి అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో తల్లులకు ముర్రుపాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ హాజీరా, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్గా సుధాకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ (గుండారం) ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్గా కాసమల్ల సుధాకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సునం ద జనగామ జిల్లా గర్ల్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో పెద్దపల్లి జిల్లా జూలపల్లి ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ బదిలీపై వచ్చారు. బదిలీపై వచ్చిన ప్రిన్సిపాల్ కు తిక్క రమేష్, జాలిగాం రమేష్, బాబురావు, నసీమా, సంజీవ్, రూప, నగేష్, సిబ్బంది కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్సీ రిజర్వేషన్ల నిర్ణయం హర్షించదగ్గ విషయం

## - జాతీయ అధ్యక్షులు దండు సురేందర్

**సూర్య, వీణవంక**



ఎస్సీ రిజర్వేషన్ల నిర్ణయం హర్షించదగ్గ విషయం అని జాతీయ అధ్యక్షులు దండు సురేందర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా వర్గీకరణ సమయంలో ముందుండి మాదిగలతో పాటు ఉపకులాలు అయినటువంటి 58 ఉపకులాలు మాదిగల తో పాటు మాకు న్యాయం జరగాలని, హక్కులు రావాలని బాబాసాహెబ్ అంబేద్కర్ తెచ్చిన రిజర్వేషన్ ఫలాలు ప్రతి కులానికి, ప్రతి వర్గానికి, ప్రతి కుటుంబానికి చెందాలని, చెందేలా న్యాయం చేయాలని 35 సంవత్సరాలుగా రోడ్లమీద ఎండనక, వాననక రైలు రోకో, రాస్తారోకో, బస్సు రోకోలని తెలంగాణ బంద్, ఆంధ్ర బంద్, ఢిల్లీ బంద్, జంతర్ మంతర్ అని అనేక రకాలుగా అనేక విధాలుగా నిరసనలు తెలియజేస్తున్న, కేంద్ర ప్రభుత్వాలు కేవలం మా ఓటు కోసం మమ్మల్ని వాడుకొని మా యొక్క న్యాయమైన డిమాండ్లను తీర్చకుండా వారి రాజకీయ పబ్బం గడుపుకొని అధికారంలోకి వచ్చాక మమ్మల్ని మోసం చేస్తున్నారని వారన్నారు. కావున ఒకటి, రెండు తేదీలలో ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేయడానికి తెలంగాణలో ఉన్న మారుమూల పల్లెల నుండి ఢిల్లీకి మూడు వేల కిలోమీటర్ల దూరం నుండి వచ్చామని మా హక్కులు మాకు అందించాలని, మాకు న్యాయం జరగాలని నిరసన చేయడానికి వచ్చామన్నారు. అయితే సుప్రీంకోర్టు వర్గీకరణ చేసుకోవచ్చని 2004 లో కొట్టివేసిన వర్గీకరణను కొనసాగించవచ్చునని సమాచారం వచ్చిందని, ఈ విషయానికి సంబంధించి బాధ్యత మొత్తం ప్రభుత్వాలదే అని అది కేంద్ర ప్రభుత్వం అయినా రాష్ట్ర ప్రభుత్వం అయినా మాదిగలకు చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా హక్కులు కల్పించే బాధ్యత ప్రభుత్వాలదే అని సుప్రీంకోర్టు నుండి ఏ తీర్పు వచ్చిందో ప్రభుత్వం వారు తీసుకొని మాదిగలకు ఏ రకంగా న్యాయం చేస్తారో ఆలోచించుకొని మాదిగలకు ఆయా రాష్ట్రాలలో వారి కుటుంబాలకు, కులానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు దండు సురేందర్, రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక రాజనర్సింహ, చింత శ్యామ్, రాష్ట్ర మహిళా కన్వీనర్ మామిడి శోభ, రాష్ట్ర లీగల్ సెల్ దరశనం రామకృష్ణ, రాష్ట్ర యువసేన అధ్యక్షులు గొల్లపల్లి నరేష్, రాష్ట్ర నాయకులు సిహెచ్ అశోక్, రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శాంతి కుమార్, ఎం.ఎస్.యు, రాష్ట్ర నాయకులు కాళేశ్వరపు సాల్మన్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రేణుకుంట్ల కుమార్, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ దొడ్డే రాజేంద్రప్రసాద్, ఆయా జిల్లాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల కు సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

### - సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సూర్య, హుజురాబాద్**



మహిళల పట్ల సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు శాసనసభలో హుందాగా ఉండవలసిన సీఎం రేవంత్ రెడ్డి సహనం కోల్పోయి మహిళా శాసనసభ్యుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. మహిళలను అగౌరవపరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన విమర్శలు సరికావని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పదవిలోకి రాగానే గర్వం పెరిగిపోయిందని, చిన్న, పెద్ద తేడా లేకుండా ఎవరిని పడితే వారిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని అన్నారు. శాసనసభలో మాట్లాడాల్సిన భాష కాకుండా దూషణలు, వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని అన్నారు. సభలో రాజకీయ విమర్శలు ఉండాలి తప్ప వ్యక్తిగత విమర్శలు, మహిళల ను కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదని అన్నారు. ఇలాంటి రాజకీయ నాయకుల వల్లనే రాజకీయాలంటే ప్రజల్లో తీవ్ర చులకన భావం ఏర్పడిందని అన్నారు. ఇప్పటికైనా మహిళలను గౌరవించడం సీఎం రేవంత్ రెడ్డి నేర్చుకోవాలని, శాసనసభలో మహిళలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పావని, కౌన్సిలర్లు మారేపల్లి సుశీల, కల్లేపల్లి రమాదేవి, కేసిరెడ్డి లావణ్య, నాయకురాలు శ్రీదేవి, కౌన్సిలర్లు ముక్క రమేష్, ప్రతాప్ తిరుమల్ రెడ్డి, మక్కపల్లి కుమార స్వామి, అపరాధ ముత్యం రాజు, తాళ్ల పల్లి శ్రీనివాస్ గౌడ్, నాయకులు గందే శ్రీనివాస్, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, ఎండి. ఇమ్రాన్, ఐలయ్య, రమేష్, తొగరు బిక్షపతి, తొగరు శివకృష్ణ, బాల రాజు, దిల్ శ్రీనివాస్, ప్రతాప కృష్ణ, రమేష్, కొలిపాక రవి పాల్గొన్నారు.

## క్రికెట్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన సెయింట్ జార్జ్ సి బి ఎస్ ఈ విద్యార్థులు

**కొత్తపల్లి సూర్య .....**



కొత్తపెల్లి మండలంలోని సెయింట్ జార్జ్ పాఠశాల సీబీఎస్ఈ విద్యార్థులు ఇటీవల ఆల్ ఇండియా నేషనల్ ఛాంపియన్షిప్ 2024 స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారు పల్లవి మోడల్ హైదరాబాదులో నిర్వహించినటువంటి క్రికెట్ ఛాంపియన్ షిప్ లో ఆరుగురు విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు విద్యార్థులు శ్రీ దీక్షిత్ మణిచందర్ విశ్వక్ లు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వీరు రాష్ట్రస్థాయిలో గోవాలో సెప్టెంబర్ 9 నుంచి 11 వరకు జరిగే క్రీడలో పాల్గొంటారని చైర్మన్ ఫాతిమారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు .వీళ్లకు ట్రైనింగ్ ఇచ్చినటువంటి పీఈటి సాయినాథ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఇంతటి విజయాన్ని సొంతం చేసుకున్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్ రెడ్డి బదిలి

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత ఆరు సంవత్సరాలుగా హెల్త్ ఎడ్యుకేటర్ గా విధులు నిర్వహిస్తున్న ఏ. మోహన్ రెడ్డి జనరల్ ట్రాన్స్ఫర్ లో భాగంగా ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కరీంనగర్ జిల్లా వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు బదిలీ అయినారు. మండలంలో గత ఆరు సంవత్సరాల నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని ఆరోగ్య కార్యక్రమాలలో పాల్గొంటూ విశేష సేవలను అందించారు. విధి నిర్వహణలో భాగంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై మండలం లోని 18 గ్రామాలలో ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా విధులు నిర్వహించడంలో సహకరించిన తోటి సిబ్బందికి, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కరీంనగర్ రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ రూరల్ మండలంలోని పలు గ్రామాలు దుర్శేడ్,నల్లగుంటపల్లి, బహదుర్ ఖాన్ పేట్, చమనపల్లి,చెర్లబుత్కూర్ గ్రామాలలో ఎస్ డి ఎఫ్ నిధులలి ద్వారా ఏర్పాటు చేస్తున్న లిఓపెన్ జిమ్ మరియు హై మాస్ట్ లైట్స్లి పనులకు భూమి పూజ లికరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం గా నిరంతరం కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండల మరియు కొత్తపల్లి మండలం బ్లాక్ - కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, రూరల్ మండల అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి, పలు గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర హరీష్ గౌడ్, విలసాగరం సంపత్ , బురుగు తిరుపతి గౌడ్, గంగయ్య గౌడ్, నారాయణ గౌడ్, మరియు సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు-

## సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నాం

### - ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్

**సూర్య, హుజురాబాద్**

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నామని, గొప్ప తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, తెలంగాణ ఉద్యమం నుంచే బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తున్నదన్నారు. ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ ఆనాడే ఎస్సీ వర్గీకరణ కోసం డిమాండ్ చేశారనీ ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి కేంద్రానికి పంపి వర్గీకరణ పై కేసీఆర్ వైఖరి తేటతెల్లమైనదని అన్నారు. ఎస్సీల రిజర్వేషన్ కోసం గత పాతికేళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ కు ఆయన అభినందనలు తెలిపారు.

## తహసిల్దార్ కార్యాలన్నీ ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్డీవో

**సూర్య చిగురు మామిడి...**



చిగురుమామిడి తహసీల్దార్ కార్యాలయాన్ని కరీంనగర్ ఆర్డీవో కే మహేశ్వర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ధరణి రిజిస్టర్లను తనిఖీ చేసి,రెవెన్యూ సిబ్బందితో మాట్లా డారు. తాహశీల్దార్ కార్యాలయంకు వచ్చే రైతులతో, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు కింద తీస్తున్న కాలువలలో భాగంగా చిగురుమామిడి మండలంలోని 17గ్రామాల్లో 217ఎకరాల భూమిని కాలువల కింద సర్వే చేసినట్లు చెప్పారు. గత 20రోజుల నుండి రెవెన్యూ సిబ్బందితో కలిసి యుద్ధ ప్రాతిపదికన పూర్తిస్థాయి సర్వే చేపట్టి కాలువల ద్వారా రైతులకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో నిరంతరం పనిచేస్తున్నట్లు ఆర్డీవో తెలిపారు. సైదాపూర్ మండలంలో 15ఎకరాల భూమి గౌరవ ప్రాజెక్టు కాలువలకోసం సర్వే చేసినట్లు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో 13మంది తహసిల్దార్లు బదిలీ అయినట్టు చెప్పారు. కరీంనగర్ అర్బన్ తహసిల్దార్ గా పనిచేసిన ఏం రమేష్ చిగురుమామిడి తహసిల్దార్ గా బదిలీ అయినట్లు వివరించారు. చిగురుమామిడి తహసీల్దార్ గా పనిచేసిన ఇప్ప నరేందర్ గన్నేరువరం మండలానికి బదిలీ అయినట్లు పేర్కొన్నారు.

## గంజాయి పై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో జూనియర్ కాలేజీలో ఎస్ఐ తోట తిరుపతి ఆధ్వర్యంలో విద్యార్థులకు గంజాయి పై అవగాహన సదస్సు కార్యక్రమంలో జమ్మికుంట సిఐ కోరే కిషోర్ విద్యార్థులను ఉద్దేశించి వారికి గంజాయి పై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడుతూ ఎక్కువగా గంజాయి తీసుకునేవారు 18 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల యువకులు ఎక్కువగా పట్టుబడుతున్నారని తెలిపారు. ఈ గంజాయి కి అలవాటు పడడం వల్ల ఒక మనిషి యొక్క ప్రవర్తన మూడు నెలల్లో అతని ప్రవర్తన మారిపోతుందని, దాని ద్వారా అతని చుట్టు ప్రక్కల ఉండే తోటి మిత్రులు, గ్రామ ప్రజలతో అసభ్యంగా ప్రవర్తించడం జరుగుతుందని అన్నారు. లేనిపోని విషయంలో తల దూర్చడం, ప్రతి విషయంలో గొడవలకు వెళ్లడం లాంటివి చేస్తూ, ఎక్కడ కూడా ప్రతి విషయంలో వీరి ప్రవర్తన మారిపోతూ ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామంలో వీరిపై ప్రత్యేక నిఘా పెట్టడం జరుగుతుందని, అలాగే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇలాంటి వ్యక్తులు మీకు ఎక్కడైనా అనుమానస్పదంగా కనిపిస్తే మీరు నేరుగా వచ్చి పోలీస్ స్టేషన్ లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎస్ఐ తోట తిరుపతి, కళాశాల యజమాన్యం, విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు పట్ల హుజురాబాద్ లో సంబరాలు

**సూర్య, హుజురాబాద్**

ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో హుజురాబాద్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ అన్ని పార్టీల మాదిగ నాయకులు గురువారం సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద ఊరేగింపు నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి, మందకృష్ణ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ 30 సంవత్సరాలుగా పోరాటం చేశారని అన్నారు. ఎన్నో ఆటుపోట్లను అధిగమించి ఎస్సీ వర్గీకరణ సాధించుకోగలిగామని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వెంటనే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రిక్రూట్ మెంట్ లో ఎస్సీ వర్గీకరణను అమలు పరచాలని అన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రుద్రారపు రామచంద్రం, మారేపల్లి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, తునికి వసంత్, తునికి సమ్మయ్య, పొడిశెట్టి వెంకటరాజం, డాక్టర్ శేఖర్, మిడిదొడ్డి శ్రీనివాస్, సమ్మయ్య, రామ్ రాజేశ్వర్, ఎల్లయ్య, సతీష్, ఐలయ్య, మల్లయ్య, శ్రీధర్, ఎర్ర రవీందర్, బత్తుల రాజలింగం, రామగిరి అంకుష్, రవీందర్, కుమార్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయాన్ని ఆగస్టు నెలలో ప్రారంభించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## -పెద్దపల్లి మున్సిపాలిటీ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పట్టణంలో నిర్మిస్తున్న నూతన మున్సిపల్ కార్యాలయాన్ని ఆగస్టు నెలలో ప్రారంభించాలని, ఆ దిశగా పెండింగ్ పనులు, గ్రీనరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించి పురపాలక కార్యాలయంలో పట్టణ అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. ఎల్లమ్మ చెరువును పరిశీలించిన కలెక్టర్ మినీ ట్యాంక్ బండ్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద టాయిలెట్ల నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ లో బోటింగ్ నిర్వహణ కోసం అవసరమైన జెట్టి ని త్వరితగతిన తెప్పించాలని, మినీ ట్యాంక్ బండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం పురపాలక



కార్యాలయంలో పెద్దపల్లి పట్టణ అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి మున్సిపాలిటీ సొంత ఆదాయ వనరులు పెంచుకునేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో మున్సిపాలిటీ కి రావాల్సిన అద్దెలను, ఆస్తి పన్ను, ఇతర పన్నులను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న పురపాలక కార్యాలయాన్ని ఆగస్టు మాసంలో ప్రారంభించుకోవాలని, ఆ దిశగా పెండింగ్ పనులు, కార్యాలయ ఆవరణలో గార్డెనింగ్ , గ్రీనరీ పనులనూ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణం వ్యాప్తంగా ఉన్న కుక్కలను పట్టుకొని రామగుండం లోని ఏబీసీ సెంటర్ కు తరలించాలని , అక్కడ కుక్కలకు పూర్తి స్థాయిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో కుక్కల కారణంగా ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) ద్వారా పెద్దపల్లి జిల్లాలో 30 కోట్ల రూపాయలతో రూపొందించిన అభివృద్ధి పనులను ఆగస్టు నెలలో గ్రౌండ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణంలోని డంప్ యార్డ్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటించాలి

## -సమీక్ష సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన గ్రామాల్లో పర్యటించాలని, నిత్యం పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హాలులో ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్ గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా గ్రామాల్లో పర్యటించాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని, ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త వేరు చేసి ఇచ్చేలా అవగాహన



కల్పించాలని సూచించారు. వన మహోత్సవం లో భాగంగా మొక్కలు నాటి సంరక్షించాలని, ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాలు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నీటిని కచ్చితంగా క్లోరినేషన్ చేయించాలని, నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని వివరించారు. ఇక్కడ జడ్పీ సీఈవో ఉమారాణి, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో లు రమేష్, రాజేశ్వర్, డీ ఆర్డీఓ శేషాద్రి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, డీపీఓ వీర బుచ్చయ్య, జిల్లా వైద్యాధికారి వసంత రావు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, ఎస్డీసీ రాధాభాయ్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా వెటర్నరీ అధికారి, డీఏఓ భాస్కర్, మిషన్ భగీరథ ఈఈలు విజయ్ కుమార్, జానకి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వీయ రక్షణ విధానాలు నేర్చుకోవాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**సూర్య తంగళ్లపల్లి**

తంగలపల్లి మండలం మండేపల్లి లోని ఆదర్శ పాటశాలలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ జ్వాల - 2 ప్రారంభ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూప్రస్తుత రోజులలో మహిళలకు స్వీయ రక్షణ చాలా అవసరమని,జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ జ్వాల పేరుతో సెల్ఫ్ డిఫెన్స్ కు అధిక ప్రాధాన్యత ఇస్తు జిల్లాలో ఉన్న పాఠశాలలు,కళాశాలల్లో సెల్ఫ్ డిఫెన్స్ పై అనుభవం కలిగిన శిక్షకులచే శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి గత సంవత్సరం సుమారుగా 2000 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని,ఈ కార్యక్రమానికి మంచి స్పందన రావడంతో ఈ సంవత్సరం ఆపరేషన్ జ్వాల -2 పేరుతో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి అన్ని పాఠశాలలో,కళశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇలాంటి సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణలు వలన విద్యార్థినీలు ఆపద సమయాలలో ధైర్యంగా సమస్యలు ఎలా ఎదుర్కొవ్వాలో ఉపయోగపడతాయని,కేవలం ఆకతాయిల బారి నుండే కాకుండా చైన్ స్నాచింగ్,మహిళలపై లైంగిక దాడులు జరిగే క్రమంలో వారిని సమర్ధవంతంగా తిప్పికొట్టడం లాంటి టెక్నిక్స్ నేర్పించడం జరుగుతుందన్నారు.తెలంగాణ పోలీసులు మహిళలు,విద్యార్థినీల భద్రత,వారి రక్షణ కోసం నిరంతరం పని చేస్తున్నాయని,షీ టీమ్ పోలీసులు జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలు,బస్ స్టాండ్స్,తదితర ప్రాంతాలలో సివిల్ దుస్తులతో సంచరిస్తూ ఆకతాయిల బారి నుండి రక్షణ



కల్పించే విధంగా పని చేస్తున్నారని తెలిపారు.మహిళలూ విద్యార్థినులు ఏలాంటి వేధింపులకు గురైన నిర్భయంగా ముందుకు వచ్చి జిల్లా షీ టీమ్ కి గాని డయల్ 100 కి సమాచారం అందించి సమస్యను పరిష్కరించు





కోవలని అన్నారు.యవత,విద్యార్థులు మత్తు పదార్ధాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసిసంగా బానిస కావడం ద్వారా అనుకోకుండా నేరాలు చేసే అవకాశం ఉంటుందని,యువత విద్యార్థులు గంజాయి,మత్తు పదార్ధాలను తరిమికొట్టడంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సి.ఐ మొగిలి, ఎస్.ఐ సుధాకర్,ఆదర్శ పాటశాల ప్రిన్సిపాల్ రమేష్,ఉపాధ్యాయ బృందం,కరాటే శిక్షకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - కలెక్టర్ సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల**



చదువులోవెనకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులతో స్కూల్లో జరుగుతున్న విషయాలపై ఆరా తీశారు. మీ పరిది లో వున్న స్కూల్ లను విజిట్ చెయ్యాలని ఆదేశాలు ఇచ్చారు . పిల్లలలో ఏ, బి, సి, డి కేటగిరి లో ఉన్న వివరాలు తెలుసుకున్నారు. బోధన విధానం పిల్లల ప్రగతి ఇంగ్లీష్ , హిందీ మ్యాస్ , సబ్జెక్టులపై పిల్లలకు చదవడం రాయడం పై ప్రత్యేక తరగతులు తీసుకోవాలని తెలిపారు. అలాగే అన్ని స్కూల్ లో బేసిక్ టెస్ట్ నిర్వహించాలని తెలిపారు. స్కూల్ ప్రతి టీచర్స్ ప్రిన్సిపాల్ సమయపాలన పాటించాలి ఆదేశించారు. ఈ కార్యక్రమములో డిఈఓ, జగన్ మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



జిల్లాలో ఆగస్టు 1వ తేది నుండి 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కోరారు

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య ధర్మపురి:**



ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు సుప్రీం కోర్టులో ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం శాసన సభ వేదికగా ప్రసంగించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మంత్రి దామోదర రాజనరసింహ నేతృత్వంలో ఢిల్లీకి వెళ్లి తెలంగాణ రాష్ట్రం తరపున సుప్రీం కోర్టులో వర్గీకరణ పై తమ వాదనలు వినిపించామన్నారు. వర్గీకరణకై భారతదేశంలో సీనియర్ కౌన్సిల్ని ఎంగేజ్ చెయ్యాడానికి ఎంత డబ్బు ఖర్చు అయిన రాష్ట్ర ప్రభుత్వం భరించడానికి సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకై సుప్రీంకోర్టులో ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా శాసనసభ వేదికగా లక్ష్మణ్ కుమార్ మాదిగల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. వర్గీకరణ పైన సుప్రీం కోర్టులో అనుకూలంగా తీర్పు వస్తే దానికి ప్రధాన ప్రతిపక్ష నాయకులు తమకు సహకరించాల్సింది పోయి గలాటా చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఒక ఆదివాసీ మహిళ, రాష్ట్ర మంత్రి సీతక్క గురించి తెలివి లేదు అని అహంకార పూరిత మాటలు మాట్లాడతాన్ని ఆయన తప్పు పట్టారు. విప్ లకు మైక్ ఇస్తారా అన్న కేటీఆర్ ప్రశ్నకు సమాధానంగా మీకు ప్రజలు ఓట్లు వేసి ఎలా గెలిపించారో మాకు అదే విధంగా ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. మాకు మైక్ ఇస్తే తప్పేంటన్నారు.

# తెలంగాణ ప్రజలు కోరుకున్న మార్పు ఇదేనా..
# ఈ ప్రాంత ఆడబిడ్డలను అవమానించేందుకేనా..
## - మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య బోయినపల్లి/ గంగాధర**



మన ప్రాంత నేతలే మన ఆడబిడ్డలను అవమానించిన్రు తెలంగాణ శాసనసభ కౌరవ సభను తలపించింది.అధికార గర్వంతో మదమెక్కిన కాంగ్రెస్ నేతలు అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలపై నోరూారేసుకున్నరు..సభా నాయకుడి స్థానంలో ఉన్నానన్న సోయి మరిచి స్వయంగా ముఖ్యమంత్రే ఈ వ్యాఖ్యలు చేయగా డిప్యూటీ సీఎం వంతపాడటం కలిచివేసే విషయం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మహాలక్ష్ములను గౌరవించుకుం టామని,తమది ప్రజా ప్రభుత్వమని బీరాలు పలికిన ఈ సోకాల్డ్ నేతలు.సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలను ఉద్దేశిస్తూవాళ్లను నమ్మితే బతుకు బస్టాండేనని.. ఇంకా ఏ ముఖం పెట్టుకుని అసెంబ్లీకి వస్తున్నారంటూ ఎనిండు సభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన్రు.ఇది కాంగ్రెస్ దురంహకారానికి మచ్చు తునక.నేడు మహిళా నేతలకు జరిగిన ఈ అవమానం.ఓ రకంగా తెలంగాణ సమాజానికి చీకటి దినం.బీఆర్ఎస్ పదేండ్ల పాలనే తీసుకుంటే.. రాజకీయాలు సహా అన్ని రంగాల్లో మహిళల్నిగౌరవించుకున్న తీరు ఇంకా కండ్లముందే ఉన్నది.కానీ ఈ ఎనిమిది నెలల్లోనే ఎంత మార్పు.మహిళలపై దాడులు జరగని గడియ లేదులైంగికదాడుల వార్త వినని రోజు లేదు.ఇగ రాష్ట్రంలో ఆడ బిడ్డల పరిస్థితి ఇట్లుంటే..అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేల పరిస్థితి అట్లున్నది.అసలు తెలంగాణ ప్రజలు కోరుకున్న మార్పు ఇదేనాఈ ప్రాంత ఆడబిడ్డలను అవమానించేందుకేనాలికాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టింది.పాలన చేతగాకుంటే పక్కకు తప్పుకోవాలె గానీప్రజా సమస్యలపై గొంతెత్తి నోళ్లపైవ్యక్తిగత విమర్శలకు దిగడం మాత్రం కాంగ్రెస్ నేతల నీచ రాజకీయానికి తెరలేపింది అని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.

## సీఎం రేవంత్ మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి
### -సీనియర్ న్యాయవాది బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు కట్టే కోల లక్ష్మణ్

**సూర్య కొత్తపల్లి**



నిండు శాసనసభలో మహిళా శాసనసభ్యులను అగౌరపరిచిన సీఎం రేవంత్ రెడ్డికి సీఎం పదవిలో ఒక్క క్షణం కూడా కొనసాగే నైతిక అర్హత లేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సీనియర్ న్యాయవాది కట్టెకోల లక్ష్మణ్ కుమార్ ధ్వజమెత్తారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి నిన్న జరిగిన శాసనసభ సమావేశంలో సభలో తన తోటి మహిళా ఎమ్మెల్యే అయినా సబితా ఇంద్రారెడ్డి పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆయన అవివేకితనానికి నిదర్శనమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి మొదటినుంచి మహిళల పట్ల చులకన భావమే ప్రదర్శిస్తున్నాడని దానికి నిదర్శనం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల ఆయన తీరు అద్దం పడుతుందని ఆరోపించారు. సభలో తన తోటి మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా వ్యక్తిగత దూషణలకు దిగడం, అవమానకర రీతిలో దూషించడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. సభా నాయకుడు అయి ఉండి సభలో హుందాగా ఉండవలసిన సీఎం రేవంత్ రెడ్డి ఇలా దిగజారుడు రాజకీయాలు చేయడం అభ్యంతరకరమని అన్నారు. మహిళల పట్ల చులకన భావం ప్రదర్శించడం సీఎం రేవంత్ రెడ్డికి కొత్తేమీ కాదని ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి జైలు జీవితం ఖాయమని తెలిసే ఆయన విచక్షణ కోల్పోయి ఇలాంటి చవకబారు విమర్శలు చేస్తున్నారు.సభలో మహిళా ఎమ్మెల్యే కన్నీటికి కారకుడు అయినా రేవంత్ కు మహిళల పట్ల చిత్తశుద్ధి ఉంటే బేషరతుగా తెలంగాణ మహిళా లోకానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రవీందర్ శ్రీనివాస్ అనిల్ ,నాంపల్లి తదితరులుపాల్గొన్నారు.

## మార్కెట్ డైరెక్టర్‌లకు కాట్నపెల్లిలో సన్మానం

**సూర్య చొప్పదండి**



చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గా నూతనంగా నియామకం అయిన చుప్ప శ్రీనివాస్, కొత్తపెల్లి నవీన్ లను కాంగ్రెస్ కాట్నపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి హాజరై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ను గుర్తించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం డైరెక్టర్లుగా నియమించారని తెలిపారు.నాల్గు గ్రామాల రైతులకు అను నిత్యం అందుబాటులో ఉంటూ సేవ చేయాలని సూచించారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాల్గు గ్రామాల రైతులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఎన్నికైన డైరెక్టర్లకు సన్మానం చేశారు.

## ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన ఖాజా మేయినోద్దీన్

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండల పరిషత్ కార్యాలయంలో సూపర్డెం ట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మహమ్మద్ ఖాజా మోయిను ద్దిన్ ఇన్చార్జ్ ఎంపీడీవో గా గురువారం బాధ్యతలు చేపట్టా రు. చిగురుమామిడి ఎంపీడీవో గా విధులు నిర్వర్తిస్తున్న మధుసూదన్ ఉన్నత చదువుల కోసం మూడు నెలలు సెలవు పై వెళ్లినట్లు వారు వివరించారు. మండల ప్రజలకు తమ పరిధిలో ఉన్న సమస్యలు ఏమైనా ఉంటే తమకు తెలియజేయాలని వారు కోరారు.

## సీఎం క్షమాపణ చెప్పాలని టిఆర్ఎస్ నేతల డిమాండ్

**సూర్య కమాన్ పూర్**



కరీంనగర్ జిల్లా కమాన్పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ బహిరంగ క్షమాపణ చెప్పాలని కమాన్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నేతలు వినతి పత్రం అందజేశారు.ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ నీలం సరిత, మాజీ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, బొమ్మగాని అనిల్ గౌడ్, ఎల్లబోయిన రాంమూర్తి, చొప్పరి శ్రీనివాస్, సాన సురేష్, మల్లయ్య, వెంకటేశ్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలి
### - డిఈఓ జనార్దన్ రావు

**3సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలోని జడ్పిహెచ్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బొద్దూరి రఘు కిషోర్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి సిహెచ్ జనార్దన్ రావు హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో, ఆత్మ శుద్ధితో పనిచేయాలని అన్నారు. అలాగే పదవి విరమణ పొందుతున్న రవి కిషోర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పి శ్రీధర్,బి. రఘు కిషోర్ దంపతులు, ముఖ్య అతిథులు మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్, మాజీ మండల్ ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలక రవీందర్,మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వి. రాజిరెడ్డి, పి మోహన్, శ్రీనివాసరావు,రమేష్, దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య, శ్రీనివాస్, శ్రీ వాణి, సురేందర్, ఉమాదేవి,శారద, మల్లికార్జున, హరికిషన్ శాంతికిరణ్ , మహిపాల్ రెడ్డి సీఆర్పీలు సురేందర్, రమేష్ పాల్గొన్నారు.

## మండలంలో బారాస నాయకుల నిరసన

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలో బారా స నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో బారాస మహిళ శాసన సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేశాడని మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేయడానికి ప్రయత్నించిన బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సింహాచలం జగన్ మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యేల పట్ల సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యవహరించిన తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గౌరవం, ప్రతిష్టకు భంగం వాటిల్లేలా ముఖ్యమంత్రి మాట్లాడారని, అన్నారు.గాజుల మల్లేశం, పందిళ్ళ రాజిరెడ్డి, వనం రమణయ్య, మేకల అంజి, ఉప్పు రాజయ్య, గంధం తిరుపతి, గంగాధరి శేఖర్, మారం జగన్ మనోహర్ రెడ్డి, ఎండి రియాజ్, గంధం రవి, దుర్గం కృష్ణ, బైరం తిరుపతి, పా నుగోటి రాయమల్లు, ఇప్పల రాజు, రేగుంట అంజయ్య, పొన్నం తిరుపతి, మేకల అనిల్, మెరుగు జానీ, నిమ్మ రాము, ఇప్పల తిరుమలేష్, దేవి నరేష్, పడిదం వెంకటేష్, మంతెన నాగరాజు, సంపతి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## విషపురుగుల కాటుకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స
### - మండల వైద్యాధికారి సన్నీల్ల రాజేష్ కుమార్

**సూర్య చిగురు మామిడి**



.చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పాముకాటుకు,తేలుకాటుకు, కుక్క కాటుకు,కోతికాటుకు వైద్యాన్ని అందిస్తున్నట్లు చిగురుమామిడి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సన్నీల్ల రాజేష్ కుమార్ గురువారం తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో పొలాల వద్ద,ఇంటి పరిసరాల్లో చిత్తడి ఉన్నచోట పాములు,తేళ్ల,కోతుల సంచారం ఉంటుందని రైతులు,ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. ఎవరికైనా విష పురుగులు కాటు వేసినట్లు అనిపిస్తే వెంటనే చిగురుమామిడి ప్రభుత్వాసుపత్రికి వచ్చి వైద్యం తీసుకోవాలని పేర్కొన్నారు.పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,విషజ్వరాలు సోకితే తమకు సమాచారం అందించాలని చెప్పారు.

## రేపే ఎమ్మెల్యే సతీమణి రూపాదేవి సంస్మరణ సభ

**సూర్య చొప్పదండి**



చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సతీమణి కీ.శే.మేడిపల్లి రూపాదేవి సంస్మరణ సభ శనివారం చొప్పదండి మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి చెందిన శాసనసభ్యులు, సీనియర్ నాయకులు, చొప్పదండి నియోజకవర్గంలోని ఆరు మండలాల కాంగ్రెస్ శ్రేణులు, అధికారులు, ప్రజలు పాల్గొంటారని తెలిపారు.

## పేదలకు ఇచ్చిన భూములు గుంజుకోవడం దుర్మార్గం

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆటోనగర్ ప్రాంతంలో 2007వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం దాదాపు 371 మంది నిరు పేద ప్రజలకు నివేదన స్థలాలకు పట్టాలు ఇవ్వడం జరిగింది. అందులో కొంతమంది ఇండ్లు నిర్మించుకోగా, మరి కొంతమంది ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇండ్లు నిర్మించుకోలేకపోయారు. ఇండ్లు నిర్మించుకోక ఖాళీగా ఉన్న భూములను స్థానిక మున్సిపల్ అధికారులు అక్రమంగా ఆక్రమించుకొని అందులో చెత్త వేయడం జరుగుతుందని సంబంధిత బాధితులు వాపోయారు. బాధితులకు మద్దతుగా బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు సంబంధిత ప్రాంతానికి వెళ్లి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు జీడీ మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఇచ్చిన భూములలో అక్రమంగా మున్సిపల్ అధికారులు చెత్త వేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు కళ్ళు తెరిచి ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న మున్సిపల్ పాలకవర్గ సభ్యుల పైన చర్యలు తీసుకొని ఆ భూములను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు భూమిని ఇస్తామని చెబుతా ఉంటే జమ్మికుంట మున్సిపల్ పరిధిలో మాత్రం పేదలకు ఇచ్చిన భూములను గుంజుకోవడం ఎంతవరకు సమంజసం అని అధికారులను ప్రశ్నించారు. పట్టణంలో ఉన్న నిరుపేదల భూములను ఆక్రమించుకోవాలని చూస్తే భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ చూస్తూ ఊరుకోదని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పల్లపు రవి, కైలాష్ కోటి గణేష్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటికలు స్వరూప, మేక సుధాకర్ రెడ్డి, మోడెం రాజు, బల్సుకురి రాజేష్ గిరివేని విజేందర్, కుంభాల వెంకట్రాజ్యం, ఆకుల కిషన్,, భూ బాధితులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీల వర్గీకరణ బిల్లుపై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం

**సూర్య కోరుట్ల రూరల్**



ఎస్సీ, ఎస్టీల. వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షనీయమని టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వన తడుపుల అంజయ్య అన్నారు. గత మూడు శతాబ్దాలుగా ఎస్సీ ఎస్టీ ల వర్గీకరణ పై ఎటు తేల్చుకో కా అనేకమంది తమ ప్రాణాల్ని. సైతం లెక్క చేయకుండా పోరాటం చేసిన ఫలితం ఈరోజు దక్కిందని అంజయ్య అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును మనమందరము మనస్ఫూర్తిగా ఆహ్వానించదగ్గ విషయమేనని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ తీర్పును రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా అమలుపరచాలని ఆయన కోరారు. ఎస్సీ, ఎస్టీల. లో ఉన్నటువంటి. ఉప కులాల్లో ఉన్న సామాన్య ప్రజలకు ఫలితం అందుతుందని ముఖ్యంగా విద్య ఉద్యోగం. అలాగే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పలు. పథకాల్లో భాగస్వామ్యం కల్పించినట్టు అయిందని అన్నారు. ముఖ్యంగా ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలకు జనాభా దామాషా ప్రకారం. వాటి ఫలాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్, ఆనంద్, వినోద్, అజయ్, రాజం, ప్రణీత్. బర్ల సుధీర్. తుకారం. పేర్ల సత్యం. పాల్గొన్నారు.

# పండుటాకు జీవితాలకు.. అతనొక పండగ వెలుగు..

## -మలి వయసులో ... ఆయనే అన్నీ... - నిరాశ నిస్పృహ జీవితాలకు అతడు ఒక ధైర్యం నవ జీవన సౌధం..

## - ప్రజాసేవలో మల్లుగారి నర్సయ్య గౌడ్ ది విబిన్నపాత్ర..

**సూర్య గంభీరావుపేట**

ముదిమి మీద పడుతున్న దేహాలు నిన్నటి వెలుగులకు సజీవ సాక్షాలుగా నిలవాల్సిన సమాజంలో నేడు చీకటి బ్రతుకులకు నిదర్శనాలుగా నిలుస్తున్నాయి. జీవితపు ఆఖరి మజిలీలో ఆదరణ కరువై అనాధలుగా కృంగిపోతున్న వారికి మలి సంధ్య వెలుగుల్ని నింపి వృద్ధులకు ఊత కర్రగా "మా అనాధ వృద్ధాశ్రమము "నిలిచి వృద్ధులకు అభాగ్యులకు అండగా నిలుస్తున్నది.



**- సామాజిక సేవలో నర్సాగౌడ్ ది విభిన్న పాత్ర.**

సమాజ నిర్మాణమునకు సంపద సృష్టికి పునాదిరాళ్లయిన వృద్ధులు జాతి సంపదగా సంరక్షించుకోవడం సామాజిక బాధ్యతగా భావించి మల్లు గారి నర్సయ్య గౌడ్ 2001లో మా స్వచ్చంద సేవా సంస్థను ఏర్పాటు చేసి గత 18 సంవత్సరాల నుండి వృద్ధులకు ఆసరాగా ఉంటూ అన్ని తానే స్వయంగా సేవలు అందిస్తూ మా వృద్ధాశ్రమమును గంభీరావుపేటలో నడిపిస్తున్నారు.

**-వృద్ధులకు అన్నీ తానై సేవలు చేస్తూ..**

ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం పొందకుండా సొంత ఇంట్లో గత 18 సంవత్సరాల నుండి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు తానే అన్ని రకాల సేవలు చేస్తూ ప్రచారాలకు ప్రాముఖ్యత ఇవ్వకుండా మనస్సాక్షిగా దైవసాక్షిగా అభాగ్య వృద్ధులకు ఆత్మబంధువుగా నిలిచారు. ఆత్మీయ సందర్శకుల సహకారంతో మిత్రుల ప్రోత్సాహంతో పాటు సొంత ఖర్చులతో ఈ ఆశ్రమను నిర్వహించడం విశేషం. అనాధ వృద్ధులందరినీ తనకు దేవుడు ఇచ్చిన వరంగా తల్లిదండ్రులుగా భావించి ఎన్నో జన్మల పుణ్య ఫలితంగా ఈ తల్లిదండ్రులకు సేవ చేసే భాగ్యం కలిగిందని నర్సయ్య గౌడ్ అన్నారు. పిల్లల కోసం వారి ఎదుగుదల కోసం సర్వస్వం త్యాగం చేసిన వృద్ధ తరాలను సమాజపు వరాలుగా భావించాలన్నారు.

**-ప్రస్తుతం ఆశ్రమంలో 31 మంది వృద్ధుల ఆశ్రయం.**

ప్రస్తుతం మా అనాధ వృద్ధాశ్రమంలో 31 మంది వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారు. చూపు కోల్పోయిన(గుడ్డివారు ) మానసిక వైకల్యం గలవారున్నారు.వివిధ కారణాల వల్ల ఆశ్రయమునకు వచ్చి ఆశ్రయం పొందిన వారిలో ఇప్పటివరకు సుమారు 50 మందిని కౌన్సిలింగ్ చేసి వారి వారి కుటుంబాల వద్దకు తిరిగి చేర్పించారు.

**- కరోనా మహమ్మారిని సైతం లెక్కచేయకుండా.**

కరోనా మహమ్మారి వనికించిన పరిస్థితులలో కూడా తమకు తాము బ్రతికితే చాలనుకున్న భయంకర పరిస్థితులలో ప్రాణాన్ని లెక్కచేయకుండా 13 మందితో తాను స్వయంగా సేవలు చేస్తూ కలిసి జీవించటం నిజమైన సేవకు నిబద్ధతకు నిదర్శనం అందరికీ ఆదర్శం. ఎనిమిది మందికి నేత్ర చికిత్సలు చేయించి వారి చూపుకు కారణమయ్యారు. వృద్ధాశ్రమునకు వచ్చేటప్పుడు నడుస్తూ వస్తారు తర్వాత కర్ర సహాయంతో ఆ తర్వాత నడవలేని స్థితి చివరికి పడకపై నెలల తరబడి అస్తవ్యస్తకు గురైతే స్వయంగా వారికి స్నానం చేయించడం మలమూత్రములను శుద్ధి చేయించటం వారి బట్టలు ఉతకడం మందులు వేయించడం వంటి సేవలు చేస్తూ వారు మరణిస్తే వారికి కొడుకై ఇప్పటివరకు 27 మందికి దహన సంస్కారములు చేయడం అద్భుతం.

**-పండుటాకు జీవితాలకు అతను ఒక పండగ వెలుగు.**

ఆకలితో అలమటించే అభాగ్యులకు ఆయన అన్నదాత, మాకు ఎవ్వరూ లేరన్న వారికి అన్నీ తానై బంధాలకు బంధుత్వాలకు దూరమైన వారికి తను ఒక ఆత్మబంధువుగా నిలిచి నీడలేని వారికి నీడనిచ్చే నిజమైనతోడు నిరాశ నిస్పృహ జీవితాలకు అతడు ఒక ధైర్యం నవ జీవన సౌధంగా . దయ లేని సంతానం వల్ల దయనీయమైన జీవితాలకు తోడు నీడగా, గతి తప్పి చిత్రమైన జీవితాలకు చితికిన బతుకులకు తను ఒక భద్రత భరోసాగా కల్పిస్తూ . అన్ని పండగలను వృద్ధులతో జరుపుకోవడం ఆయా పండగ వంటలను స్వయంగా చేసి వారికి తినిపించటం. కుటుంబ వాతావరణంలో ప్రచారాల ఆర్భాటం లేకుండా మనస్సాక్షిగా దైవకార్యంగా వృద్ధులకు సేవలు అందిస్తూ అందరితో కలిసి ఒకే కుటుంబంలాగా ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. కోటి ఆశలతో పిల్లలను పెంచడానికి కొవ్వొత్తిలా కరిగిపోతారు.బండెడు సంసారం ఈడడానికి నూరేళ్ల జీవితాన్ని త్యాగం చేస్తారు. కడుపు ఎండ పెట్టుకుని చెట్టోలే పిల్లల్ని పెంచుకుంటారు. ఆఖరికి తల్లిదండ్రులను వదిలి పోతారు. చస్తే పాడే మోస్తారని, తల కొరివి వారు పెడతారని, కర్మ కండలు శ్రద్ధగా చేస్తారని, దినకర్మలు చేస్తారని ఆత్మను తరింప చేస్తారని రక్తమంతా ధారపోస్తే వృద్ధాప్యంలో అభాగ్యులుగా అనాధలుగా, మిగల్చకూడదు.

**- నీడ లేని నాకు నిజమైన తోడు మాసారు...**



మాది సిరిసిల్ల నాకు కంటి చూపు లేదు. ఇల్లు పిల్లలు లేకపోవడంతో అప్పటి జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్ గంభీరావుపేటలోని మా అనాధ వృద్ధాశ్రమంలో నన్ను చేర్పించారు. నేను గత 11 సంవత్సరాలుగా ఈ ఆశ్రమంలో నివాసం ఉంటున్నాను. కంటి చూపు లేకపోయినా మా సారు ఇక్కడ అన్ని తానై తండ్రి తల్లి లాగా పిల్లల వలే మాకు అన్ని సేవలు చేస్తున్నాడు. ఇక్కడ మాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జీవిస్తున్నాం.

**-సిద్దమ్మ, సిరిసిల్ల...**

**కరోనా రక్కసి నుండి కాపాడిన దేవుడు...**



కరోనా విపత్కర సమయంలో గొల్లపల్లి బస్టాండ్ లో కళ్ళు పోయి కాళ్లు నడవలేని స్థితిలో ఉన్న నన్ను పలకరించే వారు లేక సమయంలో నన్ను తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా ఆదరించి ఆశ్ర మంలో చేర్పించుకొని కళ్ళులేని నాకు ఆపరేషన్ చేయి ంచి కళ్ళు తెప్పించి నడవలేని నాకు వైద్యం చేయించి నడిచేటట్టు చేసి కొత్త జీవితాన్ని ప్రసాదించిన మా దేవుడు. 25 సంవత్సరాలుగా ఒంటరిగా ఉంటున్న నాకు ఈ ఆశ్రమమే పెద్ద కుటుంబం.

**-అబ్దుల్ ఖాదర్, కామారెడ్డి..**

**నా పేదరికమే పేదలను ఆదరించడానికి దిక్సూచి..**



అవ్వకిచ్చిన మాటే అభాగ్యుల వృద్ధాశ్రమం ఏర్పాటుకు కారణమని నిరాధారణకు గురైన వృద్ధులను జీవిత చరమాంకంలో ఆదరించితే అన్ని దైవాలకు పూజలు చేసిన ఫలితం దక్కుతుందని వృద్ధాప్యం చాలా సున్నితమైనదని వృద్ధులను పుణ్య కార్యక్రమమున చిన్నతనంలో నా తల్లి చెప్పిన మాటను జీవన వాక్యంగా తీసుకొని ఈ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నాను. చిన్ననాటి పేదరికం నిరాధారణ సమాజ వివక్షత తండ్రి లేని జీవితం తల్లి అవిశ్రాంత శ్రమ కలగలిపి సామాజిక సేవకు ఆయుధాలుగా మార్చుకుని ఈ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నాను. ఉన్నత చదువులు చదివి ఉద్యోగం వచ్చిన వదిలి ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఉత్తమ సేవ సాధించి నప్పటికీ ఊపిరి పోయేంతవరకు ఊపిరినిచ్చిన ఊరిలోనే జీవితాన్నీ సమాజ సేవకు అంకితం చేయాలనేదే సంకల్పం.అభాగ్యవృద్ధులకు స్వయంగా సేవలందించడం ఎన్నో జన్మల పుణ్యంగా తల్లిదండ్రుల ఆశీర్వాదంగా దైవ కార్యక్రమంగా భావిస్తున్నాను. నలుగురి సంతోషమే నా సంతోషంగా జీవిస్తున్నాను.

**-మల్లుగారి నర్సయ్య గౌడ్, మా అనాధ ఆశ్రమ నిర్వాహకులు, గంభీరావుపేట**

# బిఆర్ఎస్ ప్రతిపక్ష హెూదాను నిర్వీర్యం చేసింది..

**- చక్రధర్ రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**

అసెంబ్లీలో జరిగిన సంఘటనలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది ఎలాంటి తప్పు లేకున్నా కేటీఆర్ తప్పుడుగా వక్రీకరిస్తూ ధర్నాలు,రాస్తారోకోలు చేయిస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గం కనమనేని చక్రధర్ రెడ్డి ఆరోపి ంచారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చక్రధర్ రెడ్డి మాట్లా డుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మహిళ లకు తీవ్ర అవమానం జరిగిందని ఒక్క మహిళ కూడా మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. అసెంబ్లీలో



జరిగిన సంఘటనకు సీఎం రేవంత్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని అయినప్పటికీ కేటీఆర్ సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ కార్యకర్తలతో ధర్నాలు,రాస్తారోకో లు చేయిస్తున్నాడని ఆరోపించారు.గతంలో కాంగ్రెస్ పార్టీకి సబితా ఇంద్రారెడ్డి వెన్నుపోటు పొడిచి బిఆర్ఎస్ పార్టీలో మంత్రి పదవి పొందారని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హెూదా లేకుండా చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని దీన్ని ఓర్వలేక ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయడం కెసిఆర్, కేటీఆర్ లు మానుకోవాలని చక్రధర్ రెడ్డి హితవు పలికారు.ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య శివప్రసాద్,వెలుముల తిరుపతి రెడ్డి,ఎల్లె లక్ష్మీనారాయణ,మ్యాన ప్రసాద్, రాజశేఖర్,పొన్నం లక్ష్మణ్ గౌడ్, ఉన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**



అసెంబ్లీ సాక్షిగా మహిళా ఎమ్మెల్యేలను అవమానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తీరును నిరసిస్తూ సిరిసిల్లలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీ మహిళ ఎమ్మెల్యేలను నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అవమానించడాన్ని నిరసిస్తూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సిరిసిల్లలో అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాష్ట్ర సమితి నాయకులు నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి లు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల్ని అవమానించడం హేయమైన చర్యఅని అన్నారు. నిండు సభలో మహిళ ఎమ్మెల్యే లని కూడా చూడకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం అతని విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడూరు ప్రవీణ్,సహకార సంఘాల జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్ రావు, తంగళ్ళపల్లి ఎంపీపీ పడిగెల మానస రాజు,మండల అధ్యక్షుడు గజబింకర్ రాజన్న,బొల్లి రామ్మోహన్,మ్యాన రవి, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల రెండున అయ్యప్ప స్వామి దేవాలయంలో కోటి ఎనిమిది లక్షలకుంకుమార్చన

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఈ నెల రెండు నుండి తొమ్మిదవ తేదీ వరకు కోటి ఎనిమిది లక్షల కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు రాచ విద్యాసాగర్ గురు స్వామి తెలిపారు.సిరిసిల్ల హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాగర్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న శ్రీరాజశ్యామల,శ్రీ వారాహి సహిత,శ్రీ లలితా త్రిపుర సుందరీ,శ్రీ అష్టలక్ష్మీ సహిత శ్రీలక్ష్మీ నారాయణ దేవాలయాల 3వ వార్షికోత్సవం సందర్భముగా ఆగస్టు 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు కోటి ఎనిమిది లక్షల కుంకుమార్చన పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇట్టి దైవ కార్యక్రమానికి ప్రతి ఒక్క సువాసినులు ఈ పూజలో పాల్గొనాలన్నారు.కుంకుమార్చనకు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని అలాగే ఎటువంటి పూజ సామాగ్రి కూడా తీసుకరానవసరం లేదన్నారు.పూజకు సంబంధించిన సామాగ్రి మొత్తం ఉచితంగా అందిస్తున్నట్లు సాగర్ గురుస్వామి తెలిపారు. కార్యక్రమ అనంతరం పాల్గొన్న సుహాసినిలతో పాటు కుటుంబ సభ్యులకు భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు.పూజలో పాల్గొనే వారు ఉదయం తొమ్మిది గంటల లోపు ఆలయానికి చేరుకోవాలన్నారు.ఈ విలేకరుల సమావేశంలో సురేష్,గడ్డం భగవాన్,బోప్ప దేవయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిందం కమలాకర్ కి ఘన సన్మానం

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ ఆయుర్వేద విజ్ఞాన సదస్సులో సిరిసిల్ల ప్రాంతానికి చెందిన జిందం కమలాకర్ కి ఘనంగా యాదగిరి గుట్ట అఖిల భారత పద్మశాలి సత్రంలో పారం పర్య వైద్యమహా సంఘం సంప్రదాయ ఔషధ విజ్ఞాన సదస్సు లో సన్మానించారు. తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాల ప్రాంతాల నుండీ 250 మంది ఆయుర్వేద వైద్యుల హాజరు కాగా మన సిరిసిల్ల నెహ్రూనగర్ కు చెందిన ఆయుర్వేద వైద్యులు జిందం కమలాకర్ కి అవార్డ్,శాలువాతో ఘనంగా సత్కరించారు.ఇందులో ఆల్ ఇండియా ఆయుష్ ప్రోపిసర్ సురేష్ జేకొటియ జమాల్ కాన్,తెలంగాణ పారంపర్య వైద్య మహా సంఘం అధ్యక్షులు దొంత యాత్రి మహా ఋషి బాను ప్రసాద్,శ్రీనివాస్ రామంచి,స్వామి నర్సయ్య,పారం పర్యా మహా సంఘం అధ్యక్షుడు చెంద్రశేకర్ రాజులు అభినందించారు.ఈ కార్యక్ర మంలో కమలాకర్ మాట్లాడుతూ ఎన్నో దీర్ఘకాలిక మొండి వ్యాధులకు మన ఆయుర్వేదం లో వాటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుందని మన చుట్టూ ఉండే చెట్లు,మొక్కలు మనకు ప్రాణ వాయువు అని ప్రతి ఒక్కరూ చెట్లను నటి పర్యావరణన్ని కాపాడాలని, నిత్య జీవితంలో మనం తినే అలవాట్లు మారడం వల్ల మనకు అనేక రోగాలను తెచ్చి పేడుతున్నా యని ఉన్నారు.మన ఆయుర్వేదం ఎంతో మొండి దీర్ఘకాలిక వ్యాధులకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలిపారు.ప్రకృతిలో చెట్లు మొక్కలు నుండి ఎన్నో ఔషధలు మానవ దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసే గుణం ఉందని తెలిపారు.ప్రతి ఒక్కరూ మన ఆయుర్వేద విది విదానాలను పాటించి ఆయురారోగ్యాలతో ఉండాలనీ కోరారు.

# నిధులు విడుదల చేయకపోతే మంత్రుల ఇండ్ల ముట్టడి

## - లబ్ధిదారుల ధర్నా, రాస్తారోకో

**సూర్య, హుజురాబాద్**



దళిత బంధు రెండో విడత నిధులు ప్రభుత్వం విడుదల చేయకపోతే మంత్రుల ఇండ్ల ముట్టడి కార్యక్రమం చేపడతామని, పోరాటాన్ని ఉధృతం చేస్తామని దళిత బంధు బాధితులు పేర్కొన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రెండో విడత దళిత బంధు నిధులు మంజూరు కానీ బాధితులు ఆందోళన నిర్వహించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బాధితులు చేస్తున్న ధర్నా, రాస్తారోకో ఉధృతం కావడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి బాధితులను బలవంతాన తీసుకొని అరెస్టు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దళిత బంధు రెండో విడత నిధులను విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మీనమేషాలు లెక్క పెడుతుందని అన్నారు. దళిత బంధు రెండో విడత నిధుల విడుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా చూస్తూ తమను ఇబ్బందుల పాలు చేస్తుందని అన్నారు. సుమారు 5000 మంది బాధితులు హుజురాబాద్ నియోజకవర్గం లో రెండో విడత నిధులు విడుదల కాక తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళిత బంధు స్థానంలో అంబేద్కర్ పథకాన్ని ప్రవేశపెడతామని వాగ్దానం చేసిందని కానీ దళిత బంధు నిధులు విడుదల చేయక అభయహస్తం పథకం గురించి మాట్లాడక ప్రజలను అయోమయంలో పడవేసిందని అన్నారు. ప్రభుత్వం దళిత బంధు విషయంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ దళితులను ఇబ్బందుల పాలు చేస్తుందని అన్నారు. దళిత బంధు నిధుల విషయంలో మాట్లాడితే అరెస్టులు చేస్తూ నిర్బంధాన్ని గురి చేస్తుందని అన్నారు. తమ సమస్యలు పరిష్కరించడంలో జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ చూపాలని వారి డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే మరింత ఉధృతం చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ విడత దళిత బంధు సాధన సమితి నాయకులు కొలుగూరి సురేష్, కొలువురు నరేష్, అక్కినపల్లి ఆకాష్, బిక్షపతి, రక్షిత్, నాగరాజు, మంద వేణు, రామంచ శ్రీకాంత్, మహంకాళి రమేష్, రాజేష్, కుమార్, విజయ్, రమేష్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు హర్షనీయం

**సూర్య ఎండపల్లి**

ఎస్సీ వర్గీకరణ తీర్పుపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయమని జగిత్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్, ఉమ్మడి వెల్గటూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్రాల స్వేచ్ఛనిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం ఉత్తర్వులు ఇవ్వడం ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాట స్ఫూర్తి కి చారిత్రాత్మక విజయమని అన్నారు.ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల వర్గీకరణ పోరాటంలో ఎంతోమంది ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు అసువులు బాసారని ,ఎస్సీ వర్గీకరణ అంశాన్ని అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు

**- బొక్కెన అరుణ్ కుమార్**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రములో గురువారం రోజు భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు బొక్కెన అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ప్రధాని నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగ బొక్కెన అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రత్మక తీర్పును స్వాగతిస్తున్నామని, గొప్ప తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులకు మన స్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ, యాబై ఏళ్ల సుదీర్ఘ సమస్యకు నేడు పరిష్కారం లభించిందని, ఎన్నో ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం లభించిందని, ఎన్నో త్యాగాలకు గౌరవం దక్కిందని, దశాబ్దాల కల నెరవేరిందని దళితుల అందరికి ఇది పండుగ రోజని, ఇంటింటా సంబురాలు జరుపుకునే రోజని, ప్రధాని నరేంద్ర మోడీ మాట ఇచ్చి నిలబెట్టుకున్నారు అని ఎలాంటి న్యాయ చిక్కులు లేకుండా చేశారని ప్రధాని నరేంద్ర మోడీ నీ యావత్ దళిత ప్రజలందరూ జీవితాంతం గుర్తు పెట్టుకుంటారు అని తెలిపారు.సుప్రీం కోర్టు తీర్పు వచ్చింది కాబట్టి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, వెంటనే ప్రభుత్వం ఇచ్చే నోటిఫికేషన్లలో, విద్య, ఉద్యోగ అవకాశాల్లో యువతకు అవకాశం కల్పించాలని కోరుతున్నామని కోరారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు బొక్కెన అరుణ్ కుమార్, భారతీయ జనతా పార్టీ యువమోర్చ మండల ప్రధాన కార్యదర్శి గుంటుక అంజి, మండల ఉపాధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బంద నరసింహ రెడ్డి, సాయిబాబా,స్వామి బిజెపి నాయకులు,కార్యకర్తలు దళిత నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా మున్నూరుకాపు ఉపాధ్యక్షుడికి సన్మానం

**సూర్య, కోరుట్ల టౌన్**



జగిత్యాల జిల్లా మున్నూరుకాపు ఉపాధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన బండారి శంకర్ ను కోరుట్ల పట్టణ శ్రీరామ మున్నూరుకాపు యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీరాములు రాజు, నీలి అంజనేయులు, సంఘ అధ్యక్షులు చెట్లపెల్లి సాగర్, ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, కృష్ణంరాజు, జీవన్, అజిత్, రాజేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంఆర్పిఎస్ విజయోత్సవ సంబరాలను విజయవంతం చేయండి

**సూర్య కథలాపూర్**



మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించే ఎంఆర్‌పిఎస్ విజయోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని ఎం ఆర్ పి ఎస్ నాయకులుకాశవత్తుల లక్ష్మి రాజం, కలిగోట రాజం కోరారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సుప్రీం కోర్టు ఎడుగురు జడ్జీలతో కూడిన ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ అమలుకు చారిత్రాత్మక తీర్పు ఇవ్వడం, 30 సంవత్సరాల మంద కృష్ణ మాదిగ పోరాటం లో వర్గీకరణ సాధించడం మాదిగ, మాదిగ ఉప కులాల విజయమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కు ధన్యవాదాలు తెలుపుతూ విజయోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాదిగ నాయకులు తెడ్డు శేఖర్, బాలే నీల కంఠం, తుర్తి దేవయ్య, నల్ల రంజిత్ తదితరులు ఉన్నారు.

## నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కె.వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి నూతన ప్రిన్సిపాల్ కు స్వాగతం పలుకుతూ పూలే బొకే అందించి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అధ్యాపకులు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి శాయశక్తుల కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె. వేణు, సిహెచ్. జైపాల్ రెడ్డి, ఏం ప్రమోద్ కుమార్, ఎస్. బాలకృష్ణారెడ్డి, డి.జయశీల, సిహెచ్. నరసయ్య, డాక్టర్ పి.తిరుపతి, ఏం.సుమన్, బి.భాస్కర్, ఎం ప్రవీణ్, దీక్షిత, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**- తాసిల్దార్‌కు వినతి పత్రం**

**సూర్య ఎండపల్లి**



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఎండపల్లి మండల ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే)ఐజేయూ అధ్యక్షుడు కుమార్ పేర్కొన్నారు. గురువారం టీయూడబ్ల్యూజే ఐ జే యూ ఆదేశాల మేరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ ఎండపల్లి తాహసిల్దార్ కదార్ల రవికాంత్, కు ఎండపల్లి మండల జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల సేవలను విస్మరిస్తున్నారని, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల హామీ నీటి మూటగానే మిగిలిందని, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్ట్ లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నల్లాల కుమార్, బాలసాని శ్రవణ్ కుమార్, చిలుక సతీష్, నాగ సముద్రాల శ్రీనివాస్, గుండ గంగయ్య, బొడ్డు రాజేశం, ఉప్పు రమేష్, , బెత్తపు లక్ష్మీరాజం పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## భాషా సామర్థ్యాల పెంపునకు పండితులు కృషి చేయాలి

**సూర్య, రాయికల్**



విద్యార్థులలో భాషా సామర్థ్యాల పెంపునకు భాషోపాధ్యాయులు కృషి చేయాలని మండల నోడల్ అధికారి యస్.రాఘవులు అన్నారు.కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నేషనల్ అఛీవ్‌మెంట్ సర్వే న్యాస్ శిక్షణలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు రాయికల్ నందు రాయికల్ మేడిపల్లి భీమారం మండలాల తెలుగు పండితులకు సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు సైతం తెలుగును సరిగా చదవలేకపోతున్నారని, రాయలేకపోతున్నారని సర్వే వెల్లడించింది అన్నారు.జిల్లా రిసోర్స్ పర్సన్ నారంబట్ల హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు తక్కువగా ఉన్నాయని భాషాభివృద్ధికి వ్యూహాలు రూపొందించుకొవాలని అన్నారు . తెలుగు రిసోర్స్ పర్సన్ చెరుకు మహేశ్వర శర్మ మోతుకుల నారాయణ గౌడ్ లు మాట్లాడుతూ న్యాస్ సర్వేలో భాగంగా నిర్వహించే తెలుగు పరీక్షలపై అవగాహన పెంచేందుకు సమావేశం ఉద్దేశం అని అన్నారు.తెలుగు ధారాళంగా చదవడం, అర్థం చేసుకుని ప్రతిస్పందించడం,అవగాహన ప్రతిస్పందన వంటి సామర్థ్యాలు పిల్లల్లో పెంచడానికి భాషోపాధ్యాయులు విశేషం గా కృషి చేయాలని కోరారు.నవంబరు నెల లో 3,6, 9 తరగతులకు న్యాస్ పరీక్షల నిర్వహణ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కుడుకల రవీందర్,రాయికల్,మేడిపల్లి,భీమారం మండలాల ఉన్నత పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్ వైజర్ నీలిమ మాట్లాడుతూ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించాలని ఆపరేషన్ అయినా కూడా ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాల వలన పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని రోగాల బారిన పడకుండా తల్లిపాలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. తల్లిపాలలో ఉండే పోషక విలువల గురించి చిన్నపిల్లల తల్లులకు అవగాహన కల్పించి వివరించారు.ఈ కార్యక్రమం లో స్కూల్ టీచర్లు అంగన్వాడీ టీచర్లు గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడుగా రాజు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం లోని రామాజీపేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా ఎనుగంటి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం స్థానిక సంఘ భవనంలో సభ్యుల కార్యవర్గ సమావేశం జరుగగా నూతన కమిటీని ఎన్నుకు న్నారు ఈ కమిటీలు సంఘం అధ్యక్షుడిగా ఎనుగంటి రాజు,ఉపాధ్యక్షులుగా పల్లేర్ల నరేష్,కోశాధికారిగా బద్ధం సుధాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ సంఘ సభ్యుల అభ్యున్నతి కోసం, సంఘ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.కాగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు ఏనుగంటి నరేష్,ఏనుగంటి నాగరాజు,శంకర్,పెద్ద లింబయ్య తదితరులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల**



బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగంలో జనాభా ప్రాతిపదికన రిజర్వే షన్లు, జనగణనలో కులగణన కల్పించా లని బీసీ సంక్షేమ సంఘం ఈ నెల 5,6 వ తేదీలలో నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమం పోస్టర్లను బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ జగిత్యాల పట్టణంలో గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చలో ఢిల్లీ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మారిశెట్టి సూర్యప్రకాష్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, ముద్దం గంగారెడ్డి, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ జలశయం లోకి నీళ్లు ఎత్తిపోయాలి.

**- మాజీ జడ్పీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ అధ్యక్షులు. - స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకువాలి**

**సూర్య, ఇల్లంతకుంట**



మండలం లోని అనంతగిరి లోని అన్నపూర్ణ జలశయంలోకి మధ్య మానేరు జలశాయం కు చేరుతున్న ఎల్లంపల్లి నీళ్లు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు లో నీటి మట్టం పెరిగిందని,స్థానిక ఎమ్మెల్యే నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి నీటిని ఎత్తి పోసేలా చొరవ తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి లు పేర్కొన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ గత యాసంగి సీజన్ లో అన్నపూర్ణ రిజర్వాయర్ ద్వారా సాగునీళ్లు ఇవ్వకపోవడంతో వేలాది ఎకరాల వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోయాయని, గత యాసంగి పరిస్థితి ఇప్పుడు తీసుకురావొద్దని, ప్రభుత్వం స్పందించి వెంటనే ఎత్తిపోతలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.దీంతో పాటు మిడ్ మానేరు కుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తే దాని పరిసర గ్రామాలకు, ఇళ్ళంతకుంట, బెజ్జంకీ, గన్నేరువరం మండలాలకు ఉపయోగ కరంగా వుంటదన్నారు.వర్షాకాలంలో అన్నపూర్ణ జలశాయం ఎడారి ని తలపించేలా మారిందని, స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడాలన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కెవిన్ రెడ్డి, యువజన మండల అధ్యక్షులు బుర్ర సూర్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రడం ప్రవీణ్, యువజన విభాగం మండల సోషల్ మీడియా కన్వీనర్ రాములు యాదవ్, పట్టణ అధ్యక్షుడు రఘు, నాయకులు గోజగాని కిషన్, దయ్యాల మహేష్, సొల్లు ప్రకాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ పై సుప్రీం తీర్పు తో సంబరాలు.

**- మంద కృష్ణ పోరాట ఫలితమే.ఎంఆర్పిఎస్ నాయకులు.**

**సూర్య, ఇల్లంతకుంట..**

ఎస్సి వర్గీకరణకు సుప్రీం కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మండల కేంద్రలో ఎంఆర్పిఎస్ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. గురువారం సుప్రీం కోర్టు ఉదయం ఎబిసిడి వర్గీకరణను అమలు చేసే దిశగా దేశంలోని ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వగా, మండల ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు అంబేద్కర్ విగ్రహా ఆవరణలో టపాసులు పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేశారు.అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ చేయాలనే లక్ష్యం తో ఎంఆర్ పిఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ మూప్పై ఏళ్ల అలుపెరుగనిపోరాట ఫలితమేనని, అందుకు సహకరించిన దేశ ప్రధాని నరేంద్ర మోదీ,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు,కేంద్ర మంత్రులకు, ఎంపిలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.తడకపెల్లి భూమయ్య, గుండ్రేటి రాజు, పసుల వెంకటి, రాగటి దేవదాసు, సావనపెల్లి రాకేష్, వివిధ గ్రామాల నాయకులు వున్నారు.

## అబ్కారీ జిల్లా అధికారికి బెల్టు షాపుల పై ఎన్ హెచ్ ఆర్ సి పిర్యాదు.

**- గ్రామాల్లో విచ్చలవిడిగా నిర్వహణ.**

**సూర్య, ఇల్లంతకుంట..**

గ్రామాల్లో రోజు రోజుకి పెరుగుతున్న బెల్టు షాపుల నిర్వహణపై,అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా అబ్కారీ అధికారికి ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు అన్నాడి సత్యనారాయణ రెడ్డి పిర్యాదు చేసినట్లు గురువారం తెలిపారు.వైన్స్ షాపు వారు సిండికెట్ అయి గ్రామాల్లో బెల్టు షాపుల నిర్వాహకులకు ఒక మద్యం బాటిల్ పై రూ. 100 నుండీ రూ.140 లవరకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రధాన రోడ్ల వెంబడే వున్న ఇళ్లలో బెల్టు షాపుల నిర్వహణ తో ద్విచక్ర వాహనాలు రోడ్ల పై వరకు నిలపడం తో అటు గావెళ్లే గ్రామస్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, మద్యం మత్తులో వుంటున్న భూతల తో చుట్టూ ప్రక్కల ఇళ్ల వారు ఇబ్బంది అవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చెందుతున్నారన్నారు.చుట్టూ ఇళ్ల వారు గతంలో పోలీసులకు పిర్యాదు చేసినట్లు కూడా చెప్పరన్నారు.బెల్టు షాపులపై చర్యలు చేపట్టి బెల్టు షాపులను మూసేలా చూడాలని పిర్యాదు లో కోరారు.

## జాతీయ సాధన సర్వే పై అవగాహన కార్యక్రమం.

**- మండల నోడల్ అధికారి సంటి గంగారం..**

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలోస్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో భాగంగా రెండవ రోజు NAS-2024 (National Achievement Survey-జాతీయ సాధన సర్వే) పై అవగాహన కార్యక్రమంనిర్వహించారు. స్కూల్ కాంప్లెక్స్ స్థాయి సమావేశాల్లో భాగంగా గురువారం కేజీ టు పీజీ ఆవరణలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల గంభీరావుపేటలో రెండవ రోజు జాతీయ సాధన సర్వే(న్యాస్)-2024 పరీక్షల కోసం 3వ తరగతి విద్యార్థులను సన్నద్ధం చేయడానికి తెలుగు, ఆంగ్లం, గణితం పరిసరాల విజ్ఞానం విషయాలకు సంబంధించి ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం జరిగిందని మండల నోడల్ ఆఫీసర్ సంటి గంగారం గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంచికట్ల శ్రీనివాస్, మారుపాక బాలెల్లయ్య గార్లు, రిసోర్స్ పర్సన్ అజయ్, ప్రవీణ్, లక్ష్మీనారాయణ, రవీందర్ లు పాల్గొన్నారు. అనంతరం మండలానికి పదోన్నతి పై వచ్చిన ప్రాథమిక పాఠశాలల LFL HM లను ఘనంగా సన్మానించారు.



## ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యప్రమాణాలను పెంచాలి

**- ప్రధానోపాధ్యాయులు బి. శంకర్**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలకేంద్రంలో ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎన్ ఎ ఎస్ ( నేషనల్ అచీవ్.మెంట్ సర్వే) సమావేశం గురువారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొగ్గారపు శంకర్ ఆద్వర్యంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం. జరిగినది సమావేశం లో వారు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క విద్యా స్థాయిని నాణ్యతా ప్రమాణాలను పెంచుటకు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్య మని విద్యను మెలకువలతో కృత్యాదార భోధన చేయడం వలన ప్రమాణాలు పెంపొందించ వచ్చని తెలియజేశారు ప్రతి సంవత్సరం ప్రభుత్వం నిర్వహించే ఎన్ ఎ ఎస్ సర్వేలో విద్యావ్యవస్థ క్రమక్రమంగా పెరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమం లో యం ఎన్ ఓ వినయ్ కుమార్ సి ఆర్ పిలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మిషన్ శక్తి పథకం మహిళల సాధికారత కోసమే....

**-తల్లిపాల వారోత్సవాలపై అవగాహన సదస్సు....**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ శక్తి పథకం మహిళల సాధికారత కోసమేనని పెద్దపల్లి జిల్లా మహిళ సాధికారిత కేంద్రం మిషన్ కోఆర్డినేటర్ దయా అరుణ, ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య అన్నా రు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వందరోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేట గ్రామంలోని మహిళలకు తల్లులకు మరియు బిడ్డల సమక్షంలో "తల్లిపాల వారోత్సవాలపై" తల్లిపాల వల్ల కలిగే లాభాలు పోషక విలువలు, వాటి యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, టోల్ ఫ్రీ నెంబర్స్, మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు మొదలైన అంశాలను గురించి అవగాహన కల్పించారు. మహిళలపై పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు వాటిపై పని చేస్తున్న చట్టాలు, ల కోసం పని చేసే సఖి (181) సెంటర్ యొక్క సేవలు, వివాహ నమోదు చట్టం, సమానత్వం టోల్ ఫ్రీ నెంబర్స్, మహిళలకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు,పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ , ప్రధాన మంత్రి జీవనజ్యోతి, ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన, సురక్ష బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన మొదలైన అంశాలను గురించి అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కవిత ,పోషణ అభియాన్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్ ,అంగన్వాడి సూపర్వైజర్ ప్రేమలత ,అంగన్వాడి టీచర్లు ,ఆయా ఆశాలు తదితర మహిళలు పాల్గొన్నారు.

## అనాధలైన చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తల్లిదండ్రులు కోల్పోయి అనాధ లైన చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలని కాల్వశ్రీరాంపూర్ మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి కోరారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆశన్నపల్లె గ్రామంలో తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారుల కుటుంబాన్ని మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతి రెడ్డి పరామర్శించారు .తల్లిదండ్రులు కోల్పోయిన మంద అభిలాష్, మంద మనిషాలకు వంగల తిరుపతి రెడ్డి రూ 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. మనసున్న మారాజులు బాధిత చిన్నారులకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పెండ్లి సంపత్, కదురు రాజిరెడ్డి, కూస హరీష్, నూనెటి కుమార్, ధర్మల రవి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారి కి సన్మానం

**సూర్య గంభీరావుపేట**



సిరిసిల్ల జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వహణ అధికారిగా డి. స్వప్న బాధ్యతల స్వీకరించగా, తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం నాయకులతో కలిసి ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు. వీరి వెంట నర్మాల మాజి సర్పంచ్ ఏడబోయిన రాజు, గంభీరావుపేట మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి ఎడబోయిన అనిల్ బరిగేలా రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శిని ఘనంగా సన్మానించిన గ్రామపంచాయతీ సిబ్బంది..

**సూర్య బోయినపల్లి**



బదిలీపై వెళ్లిన బోయినపల్లి కార్యదర్శి రాజ సులోచన ను సన్మానించిన గ్రామపంచాయతీ సిబ్బంది. ఎంపీడీవో జయశీల మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని కార్యదర్శిగా బోయినపల్లి గ్రామ ప్రజలకు సేవలు అందించి ప్రజల మనసులో ఉండేలా గుర్తింపు పొందడం చాలా అభినందనీయమని అన్నారు. మాజీ సర్పంచ్ గుంటి లతా శ్రీ శంకర్, ఉప సర్పంచ్ , కార్యదర్శి, కారోబార్ నాగరాజు, మిషన్ భగీరథ అధికారి రమేషు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎం ,ఆశా వర్కర్లు, మహిళా సంఘ సిఏలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి పట్టిష్ట చర్యలు. .

**సూర్య ఓదెల**

మండలంలో ని తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం అదనపు కలెక్టర్ జీవి శ్యాం ప్రసాద్ లాల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ధరణి సమస్యలు భూసేకరణ వివిధ సర్టిఫికెట్ల జారీ మొదలగు అంశాలపై రివ్యూ నిర్వహించారు. వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించేందుకు కార్యాలయానికి వచ్చిన వారితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళికా ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రా స్థాయిలో అవసరమైన విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో వాన మహెూత్సవం కింద మొక్కలు నాటారు. ఈ సమావేశంలో ఓదెల మండల తహసిల్దార్ యాకన్న, నయాబ్ తాసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీ ఎస్ ఓ మల్లేష్, గిర్ధవర్ రమేష్, కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించిన మాజీ జడ్పీ చైర్మన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో ని పన్నూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు విజ్జగిరి భూమయ్య , మోకాలు కు శాస్త్ర చికిత్స చేసుకోగా ఆయన ను మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధు గురువారం పరామర్శించి ఆయన ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పన్నూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అల్లం తిరుపతి తల్లి, మరియు తొట్ల శ్రీనివాస్, (ఆరు) అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి మేదరబోయిన శారద కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ కాపరబోయిన శ్రీదేవి భాస్కర్, దామెర శ్రీనివాస్, చిందం రమేష్, నాగుల శ్రీనివాస్, గట్టయ్య, యాకూ బ్, బండి శ్యామ్, మహేందర్, మక్బూల్ పాషా, అంజన్న పాల్గొన్నారు.

## మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలు సరికాదు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి సునీత లక్ష్మారెడ్డి పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చేయడం సరికాదని బిఆర్ఎస్ మహిళ మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి ఖండించారు. తెలంగాణ ఆడబిడ్డలు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి ల పైన ముఖ్యమంత్రి చేసిన నీచమైన వ్యాఖ్యలకు నిరసనగా కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ఆడబిడ్డలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ కమాన్ పూర్ మండల మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మాజీ సర్పంచ్ నీలం సరిత, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలబోయిన రాంమూర్తి, చొప్పరి శ్రీనివాస్, సాన సురేష్, మల్లయ్య, వెంకటేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాల చైర్మన్ జనక్ ప్రసాద్ కు ఘన స్వాగతం

**సూర్య-గోదావరిఖని**



తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ మొదటిసారిగా చైర్మన్ హోదాలో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి రావడంతో ఆయనకు ఇక్కడి కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘమైన ఐఎన్ టీయుసి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. రామగుండం బి-పవర్ హౌస్ వద్ద జనక్ ప్రసాద్ కు ఘన స్వాగతం పలికిన ఐఎన్ టియుసి శ్రేణులు అనంతరం 200 కార్లతో భారీ ర్యాలీతో పట్టణంలోని మున్సిపల్ టీ జంక్షన్ వద్దకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూల దండ వేశారు. ఆ తదుపరి ప్రధాన చౌరస్తా వరకు సాగిన ర్యాలీ అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చొరవతో రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల హక్కుల సాధన సదుపాయాల కల్పన కోసం నిత్యం పోరాడే తనను రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ గా నియమించడం జరిగిందని వివరించారు. రాష్ట్రంలో ఉన్న కోటి ఇరవై లక్షల కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించిన వేతనాలు గత పది సంవత్సరాలుగా పెరగకపోవడం ద్వారా అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుందని, తాను చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన రెండవ రోజే ఐఎల్ఓ తో మాట్లాడి శాస్త్రీయ పరంగా కార్మికుల వేతనాలు పెంపుదల అంశంపై సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని వివరించారు. త్వరలోనే కార్మికులను ఆమోదయోగ్యమైన వేతన సవరణ జరుగుతుందని జనక్ ప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.నరసింహ రెడ్డి, పి.ధర్మపురి, జనరల్ సెక్రెటరీ వంగ లక్ష్మీపతి గౌడ్, ఎండి.అక్రం, జిల్లా అధ్యక్షులు దాస్, సెంట్రల్ క్యాంపెయినింగ్ ఇంచార్జ్ వికాస్ కుమార్ యాదవ్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్, ఆయా ఏరియాల వైస్ ప్రెసిడెంట్ లు సదానందం, కొత్త సత్యనారాయణ రెడ్డి , నాయకులు ఆరేపల్లి శ్రీనివాస్, గద్దం కృష్ణ, లింగమూర్తి, ప్రభాకర్, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్, దశరథం, నాగరాజు, ఆంజనేయులు, పాల్, నవీన్ తదితరులతో పాటు కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తదుపరి సాయంత్రం పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్ టియుసి) రామగుండం రీజియన్, భూపాలపల్లి ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సింగరేణి కార్మికులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, కొత్త బొగ్గు బావుల ఏర్పాటు కు సంబంధించిన అంశాలపై జనక్ ప్రసాద్ తో యూనియన్ ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ గా తెలంగాణ ప్రభుత్వం నియమించిన జనక్ ప్రసాద్ ను యూనియన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించి సత్కరించారు.

## అంబేద్కర్‌కు పూలమాల వేసిన దళిత నాయకులు

**సూర్య, ముస్తాబాద్**



30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తరువాత సుప్రీం కోర్టు కీలక నిర్ణయం తీసుకొని ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపిన సందర్భంగా మండలములోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు పులమాలాలు వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఎన్నో పోరాటాల ద్వారా ఎన్నో ఉద్యమాల ద్వారా ఎబిసిడి వర్గీకరణ సాధ్యమైనదని, దీని ద్వారా మాదిగలకు సరైన న్యాయము జరిగిందని కొమ్మేట రాజు అన్నారు.ఈ కార్యక్రమములో దళిత నాయకులు కొమ్మెట రాజు, సడిమెల ఎల్లము,నల్ల నరసయ్య, బాబు,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 ఏరియాలో జూలై నెలలో 114 శాతం బొగ్గు ఉత్పత్తి

**-ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ**

**సూర్య, సెంటినరీ కాలనీ 09 :**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియాలో జూలై నెలలో 114 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ తెలిపారు. 8వ కాలనీ లోని జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీఎం ఎల్.వి.సూర్యనారాయణ జూలై నెలకు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ వెలికితీత మరియు రవాణా వివరాలను తెలియజేశారు. 4,80,500 టన్నులకు గాను 5,47,374 టన్నులతో 114 శాతం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరిగిందని, అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో నాలుగు నెల్లలో కేటాయించిన లక్ష్యాలలో 22,32,900 టన్నులకు గాను 29,64,403 టన్నులు 133 శాతంలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించినట్లు వారు తెలిపారు. ఈ నెలలో అత్యధిక వర్షపాతం నమోదైన కూడా అత్యధిక శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడంలో కృషి చేసిన అధికారులకు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని వారు కోరారు. వర్షం నీటి వల్ల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల వల్ల ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీటిని వేడి చేసుకొని తాగడం, నీరు నిలువ వల్ల దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని వారు అన్నారు. అలాగే ఏరియా లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సెక్టార్-3 పాఠశాలలో వచ్చే సంవత్సరం నుండి సీబీఎస్ఈ సిలబస్ ప్రారంభం అవుతుందని, వాటికి సంబంధించిన అనుమతులను తీసుకో వడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం గృహాలలో విద్యుత్తు వినియోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇంధన పొదుపు చేయుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పొందుపరచిన కరపత్రాన్ని ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్య నారాయణ విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎస్ఓటు జీఎం ఎన్.వేంకటేశ్వరరావు, డిజిఎం (పర్సనల్) , అధికార ప్రతినిధి జి.రాజేంద్రప్రసాద్, వర్క్ షాప్ డిజిఎం ఎర్రన్న, సివిల్ డిజిఎం ధనుంజయ, ఐఈడీ డిజిఎం మురళీకృష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్,డివైపిఎం వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐకి సన్మానం

**సూర్య, శంకరపట్నం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐకొత్తపల్లి రవి ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ కాంగ్రెస్ మండల నాయకులుమర్యాద పూర్వకంగా కలిసారు.. అనంతరం ఎస్ఐకిశాలువా కప్పి సన్మానం చేశారు.. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె పాపిరెడ్డి మాజీ ఉపసర్పంచ్‌లు పంజాల వెంకటేష్, ఆడితం కుమార్, కన్నబోయిన నజంపయ్య, వెంగళ శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి, మైనార్టీ టౌన్ అధ్యక్షులు, ఎండి హరీష్, సముద్రాల లక్ష్మణ్, సీనియర్ నాయకులు లింగంపల్లి మల్లారెడ్డి, గండికోట రవి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పును స్వాగతిస్తున్నాం

**- దళిత హక్కుల పోరాట సమితి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి**

**సూర్య, తిమ్మాపూర్**



ABCD వర్గీకరణ పై కీలక ప్రకటన చేసిన సుప్రీంకోర్టు ఏడు గురు సభ్యుల తీర్పును స్వాగతిస్తున్నాం.అని దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని తిరుపతి అన్నారు.తెలంగాణ రాష్ట్ర లో అధికంగా ఉన్న మాదిగలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో వెంటనే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అలాగే ఇంతకుముందు ఇచ్చిన నోటిఫికేషన్లను వెనక్కి తీసుకొని అయినా మాదిగ ఉపకులాలకు న్యాయం చేస్తానని అసెంబ్లీ సాక్షిగా తెలిపిన మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నాము.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ తీర్పుకు బీజేపీకి ఏ సంబంధం లేదు. వర్గీకరణ చేస్తామని మాదిగలను బీజేపీ మోసం చేసింది. ఫుల్ మెజారిటీ ఉన్నా పార్లమెంటులో బిల్లు పెట్టి ఆర్టికల్ 341కి సవరణ చేయలేదు. కానీ, కాంగ్రెస్ నేతలు, సుప్రీంకోర్టు న్యాయవాదులు కపిల్ సిబల్, సల్మాన్ ఖుర్షిద్ లు వర్గీకరణకు మద్దతుగా వాదనలు చేశారు. ఈ తీర్పు రావడంలో సిపిఐ పార్టీ ,పంజాబ్ ప్రభుత్వంతో పాటూ ఆమ్ ఆద్మీ పార్టీ సిబల్, ఖుర్షిద్ వారిది ఈ కేసులో ప్రధాన పాత్ర ఈ కేసుకు బీజేపీకి ఏ సంబంధం లేదు అని విప్లవాభివందనాలతో తెలిపారు

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన బీజేపీ నాయకులు

**సూర్య, ముస్తాబాద్**



ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ బిల్లు ఆమోదం ముద్ర వేసిన సందర్భంగా బీజేపీ మండల శాఖ ఆధ్వర్యములోముస్తాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి హర్షం వ్యక్తం చేశారు.ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ కు చాలా సంవత్సరాలు గా పోరాటం చేస్తున్న మంద కృష్ణ మాదిగ కు పాలరమెంటు ఎలక్షన్ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన సందర్భంగా నరేంద్ర మోడీ కి ముస్తాబాద్ మండల బీజేపీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమములో దళిత నాయకుడు బొల్లె హరిబాబు,సీనియర్ నాయకులు చిట్నేని శ్రీనివాస రావు,కస్తూరి కార్తిక్ రెడ్డి,కారెడ్ల రమేష్ రెడ్డి, కోలా కృష్ణ, గూడవేని తిరుపతి,చికోటి మహేష్,రమేష్ గౌడ్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై గౌరవం లేని సీఎం రేవంత్ రెడ్డి

**-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు**

**సూర్య, మానకొండూర్**



సీఎం రేవంత్ రెడ్డి నిన్న అసెంబ్లీలో బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వింటే సీఎం రేవంత్ రెడ్డికి మహిళల పట్ల గౌరవం లేదని అర్థమవుతుందన్నారు. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు అన్నారు.గురువారం మానకొండూరు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా నిర్వహించి, అనంతరం సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చిన్న పిల్లలు గోలీలు ఆడుకునే విధంగా చిలిపి చేష్టలు చేస్తున్నారని, తోటి మహిళా ఎమ్మెల్యేల పట్ల గౌరవం లేదని, కీచకుడుల ప్రవర్తిస్తున్నారని, మహిళల యొక్క గౌరవం భంగం కలిగించేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యవరిస్తున్నారన్నారు.వెంటనే అసెంబ్లీ బయట అమరవీల స్థూపం వద్దకు వచ్చి బేశరతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే తీవ్రమైన సంఘటనలు చేస్తామని హెచ్చరించారు, ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి తన యొక్క తీరు మార్చుకోవాలని లేనట్లయితే భవిష్యత్తులో ఇలాంటి అనేక కార్యక్రమాలు చేపడతామని జీవి రామకృష్ణారావు హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, దేవేందర్ రెడ్డి,సిద్దం వేణు,గడ్డం నాగరాజు,శాతరాజ్ యాదగిరి,పిట్టల మధు,ఎరుకల శ్రీనివాస్,గుర్రం కిరణ్ గౌడ్,అడపా శ్రీనివాస్,పిండి సందీప్, తదితరులు, పాల్గొన్నారు.

## మాదిగల సంబరాలు.... మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం

**సూర్య, వీణవంక**



ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇన్నాళ్ళ పోరాటానికి ప్రతిఫలంగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రలో నిలిచిపోతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఇంచార్జ్ ఇంజం వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు రేణికుంట్ల సాగర్, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబాల మధునయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మోరే అరుణ్, అధికార ప్రతినిధి వంతడుపుల సంపత్, ఎంఎస్పి మండల అధ్యక్షులు పర్లపల్లి తిరుపతి, జిల్లా సీనియర్ నాయకులు బోయిని సమ్మయ్య, ఆకినపల్లి సమ్మయ్య పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ గంజాయి పట్ల అవగాహన కల్పిస్తున్న హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్

**సూర్య, శంకరపట్నం**



చెడు అలవాట్లు వద్దు ఉన్నత చదువులే లక్ష్యంగా ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడి కన్న తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని గంజాయి సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పిస్తున్న హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ యువతకు ప్రజలకు సూచించారు. గురువారం కేశవపట్నం ఎస్ఐ కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో డ్రగ్స్, సైబర్ క్రైమ్ పై యువతకు ప్రజలకు అవగాహన సదస్సు కేశవపట్నం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కన్న తల్లిదండ్రుల కలను సాకారం చేసేందుకు చదువులే లక్ష్యంగా ముందుకు సాగి ఉన్నత ఉద్యోగాలను సాధించి కన్న తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని, డ్రగ్స్, మత్తుకు బానిస అయితే బంగారు భవిష్యత్తు జీవితాలు నాశనం అవతాయని, ఎలాంటి అసాంఘిక, కార్యకలాపాలకు పాల్పడిన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్లకు అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వచ్చిన ఎలాంటి సమాచారం వచ్చిన వారి బ్యాంకు సమాచారం గానీ ఇతర సమాచారాన్ని గాని తెలియపరచవద్దని, సూచించారు. కార్యక్రమంలో కేశవపట్నం ఎఎస్ఐ సుధాకర్ ,పోలీసులు, ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన కోలకాని సత్యం

**సూర్య, కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ కి అనుబంధ గ్రామం సండ్రపల్లి లొ గత కొన్ని రోజుల క్రితం మరణించిన రేగుల పోషాలు వారి కుటుంబాన్ని పరామర్శించినా కోలకని సత్యం వారి కుటుంబానికి 25 kg ల బియ్యం, 1000, వేయి రూపాల నగదు ను అందించి ఆర్థిక సహాయం చేశారు.కుటుంబ సభ్యులు సత్యం కు కృతజ్ఞులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంకసుల మల్లయ్య, శంకర్, జలంధర్, రాజు, కిషన్, మల్లేశం, బల్లం నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# శిశువుకు తల్లి పాలే శ్రీరామ రక్ష

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సూర్య సిరిసిల్ల టౌన్**

శిశువుకు తల్లి పాలే శ్రీరామ రక్ష అని,తల్లి పాల విశిష్టతను వారోత్సవాల కార్యక్రమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సిరిసిల్ల సివిల్ ఆసుపత్రిలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం తల్లి పాల వారోత్సవాలలోని ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా మన జిల్లాలో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆగస్టు 1 నుంచి ఆగస్టు 7వ తారీఖు వరకు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ద్వారా జిల్లాలోని గర్భిణీ స్త్రీలు



అందరికీ బిడ్డకు తల్లి పాలు పట్టడం వల్ల కలిగే లాభాలు వివరించాలని,పుట్టిన ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలను మాత్రమే ఆహారంగా అందించాలని అన్నారు.ప్రసవం జరిగిన మొదటి గంటలోనే బిడ్డకు తల్లి పాలు అందించడం వల్ల బిడ్డ ఎదుగుదలకు,రోగ నిరోధక శక్తి పెంచేందుకు దోహదపడు తుందని,ఈ అంశాన్ని విస్తృతంగా గర్భిణీ స్త్రీలకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. తల్లి పాల వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆసుపత్రిలోని బాలింతలకు జిల్లా కలెక్టర్ పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సిరిసిల్ల ఆసుపత్రి ఆవరణ పరిసరాల ను పరిశీలించిన కలెక్టర్ పారిశుద్యానికి ఆసుపత్రి లో ప్రాధాన్యత కల్పించాలని ఆసుపత్రి పరిసరాల ను పరిశు భ్రంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా,జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.వసంత రావు, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం,మున్సిపల్ కమీషనర్ లావణ్య,ఆసుపత్రుల సమన్వయ కర్త డా. పెంచలయ్య,ఆర్ఎంఓలు డా.సంతోష్, డా.కాశీనాథ్,వైద్యులు డా.నాగార్జున,డా.సాయి, సీడీపీఓ లు అలేఖ్య,ఎల్లయ్య,స్థానిక ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరిచిపోలేనిది..

### - సిరిసిల్లలో గద్దర్ అన్న వర్ధంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



గద్దర్ తన శరీరంలో తూటాలు ఉన్న ప్రజల కోసం పాటుపడే వాడని,ఎర్రజెండాలు ఏకం కావాలని తపించిన మానవ మూర్తి గద్దరని,వారు లేని లోటు తెలంగాణకు తీరనిదని కార్మిక,విప్లవ ఉద్యమ నేతలు ఉద్ఘటించారు.ప్రజా యుద్ధ నౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సభ సిరిసిల్ల వాసవి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు.గద్దర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, అరుణోదయ సాంస్కృతి సమైక్య చైర్మన్ విమలక్క,గద్దర్ అన్న కుమార్తె వెన్నెల గద్దర్,యూనివర్సిటీ ప్రొఫెసర్ చింతకింది కాసింలు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ ఒక వ్యక్తి కాదని ఒక వ్యవస్థ అని కొనియాడారు.భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం పోరాడిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సభధ్యక్షులు మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు,అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్,ప్రజా గాయకుడు దరువు ఎల్లన్న, మందల భాస్కర్,కదిరే కృష్ణ,గుంటి వేణు,సిరిగిరి కిషోర్,గొట్టే రుక్మిణి,సిరిగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలి

### - సిరిసిల్ల సాహితీ సమితి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల చేనేత పరిశ్రమల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షకు రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి గురువారం సంఘీభావం తెలిపింది. ఈ మేరకు సిరిసిల్ల సాహితీ సమితి సభ్యులు నేతన్నల దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డా.జనపాల శంకరయ్య మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా కూడు, గూడు,గుడ్డ కల్పించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ప్రధాన కార్యదర్శి వెంగళ లక్ష్మణ్ చేనేత జీవితాల బతుకులపై పాట రాసి వినిపించారు.గౌరవ సలహా దారులు,ఐ.బి.ఆర్.ఎఫ్ సభ్యులు డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న వస్త్ర పరిశ్రమను ప్రభుత్వాలు ఆదుకోవాలని,కరెంటు సబ్సిడీని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో చేనేత వస్త్ర పరిశ్రమల ఐక్యవేదిక అనుబంధ సంఘాల అధ్యక్ష,కార్యదర్శులు, వస్త్ర యజమానులు,కార్మికులు,నాయకులు ఆడెపు రవీందర్, ఏనుగుల ఎల్లయ్య, తాటిపాముల దామోదర్, ఆడెపు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మత్స్యశాఖ అధికారిని కలిసిన సాన సత్యం..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం విలాసాగర్ గ్రామ మత్స్యశాఖ పారిశ్రామిక అధ్యక్షులు సాన సత్యం గురువారం సిరిసిల్ల జిల్లా ఇన్చార్జ్ మత్స్యశాఖ అధికారి వరదారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. మత్స్యశాఖ పారిశ్రామిక సంఘం సమస్యలు వివిధ అంశాలపై ఆయనకు వివరించారు. మత్స్యశాఖ కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం పథకాలు చేపడుతుందని మత్స్యశాఖ అధికారి తెలిపారు.

## 11వ రోజుకు చేరిన వస్త్ర పరిశ్రమ రిలే నిరాహార దీక్ష

**సూర్య సిరిసిల్ల టౌన్ 06**



సిరిసిల్ల పవర్లూమ్ వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించి వస్త్ర పరిశ్రమపై ఆధారపడ్డ వారందరికీ వెంటనే ఉపాధి కల్పించాలని పలు డిమాండ్లతో జెఏసి ఆధ్వర్యంలో సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 11వ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం సంపూర్ణ మద్దతు తెలిపింది.గత పది రోజులుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభం నుండి రాష్ట్ర ప్రభుత్వం గట్టెక్కించాలని సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు. వీరి దీక్షలకు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ,ప్రధాన కార్యదర్శి మండల సత్యం, ఉపాధ్యక్షులు మోర రవి,గాజుల బాలయ్యలు సంఘీభావం,మద్దతు తెలిపి -ారు.ప్రభుత్వం వెంటనే జేఏసీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి సమ స్యలను పరిష్కరించాలని లేకుంటే జిల్లాలోని అన్ని రంగాల కార్మికులను ఐక్యం చేసి పోరాటాల లో భాగస్వామ్యం అవుతామని హెచ్చరించారు. ఈ కార్య్ర కమంలో మానేరు కవులు వెంగళ లక్ష్మణ్,తెలుగుదేశం పార్టీ నాయకులు తీగల శేఖర్ గౌడ్,మ్యన వెంకటేశం. సిఐటీయు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, పాలిస్టర్ వస్త్ర వ్యాపార సంఘం అధ్యక్షులు ఆడెపు భాస్కర్,వస్త్రా వ్యాపార సంఘం అధ్యక్షులు తాటిపాముల దామోదర్, ఆసాముల సంఘం అధ్యక్షులు సిరిసిల్ల రవీందర్,ఆడెపు రవీందర్, పోరండ్ల రమేష్,ఏనుగుల ఎల్లయ్య, బందారి అశోక్ గాజుల నారాయణ, గోవింద్ విన య్ పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ జిల్లా కార్యవర్గ సమావేశం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ప్రజలకు, విద్యార్థులకు విద్య,వైద్యం,న్యాయం కోసం అండగా ఉండాలని తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ హమీద్,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్బర్,జనరల్ సెక్రెటరీ హనీఫ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు షాహిదాబేగం,యూత్ అధ్యక్షులు రాగుల ప్రశాంత్,జిల్లా కార్యదర్శి దాసరి వెంకటేశం,జిల్లా కోఆర్డినేటర్ మంత్రి రాంప్రసాద్,ఆర్గనైజర్ సెక్రటరీ కోడం మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరి పంట పొలాలపై రైతులకు అవగాహన సదస్సు

**సూర్య వేములవాడ**

అనుపురం గ్రామములో క్రోమోపిల్ అగ్రిటెక్ కంపెనీ ఆధ్వర్యములో వరి పంట పొలాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ మేనేజర్ మహిపాల్ మాట్లాడుతూ వరిలో వచ్చే మోగి పురుగు అగ్గితెగులు నివారణకు అధిక పీలికలు రావడానికి దరణి 1కేజీ,4కేజీ మోగి పురుగుకు గుళికలు వరిలో వచ్చే అగ్గి తెగులు,జింక్ పురుగు నివారణకు ట్రిపుల్ బల్వాన్ పత్తి పంటకు కావాల్సిన రసం పిల్చే పురుగులకు కాయ తొలుచు పురుగులకు కాటన్ గార్డ్,గ్రౌఫుల్ ప్రొడక్ట్స్ రైతులు వాడుకోవాలని,ఈ ప్రొడక్ట్స్ వాడటం వలన బుసారం పెరిగి పత్తి, కూరగాయలు, పళ్ళ తోటలు అధిక దిగుబడినీ ఇస్తాయని అన్నారు.ఈ కార్యక్రమములో సిరిసిల్ల ఎస్ ఓ శంకర్,రాజరాజేశ్వరి సీడ్స్ తిప్పాపూర్ స్థానిక డీలర్ శివుడు,మున్నూరు కాపు సంఘము జిల్లా సంయుక్త కార్యదర్శి ఎట్టం మల్లయ్య,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సీనియర్ న్యాయవాదిపై అక్రమ కేసు పెట్టడంపై న్యాయవాదుల నిరసన

**సూర్య, వేములవాడ:**



సిరిసిల్ల సీనియర్ న్యాయవాది సురభి సత్యనారాయణ రావుపై తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో అక్రమ కేసు బనాయించడాన్ని నిరసిస్తూ వేములవాడలో న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించారు . వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే కేసు తొలగించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రజనీ కాంత్ సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, పురుషోత్తం, విద్య సాగర్ రావు, దివాకర్, దేవయ్య, మనోహర్, అంజయ్య, గుండా రవి, దేవేందర్, సత్యనారాయణ రెడ్డి, గుజ్జ మనోహర్, భానుకృష్ణ, మహేష్, జనార్దన్, శిశిధర్ ఉన్నారు.

## నియామకం

**సూర్య. ఇల్లంతకుంట.**



ఇల్లంతకుంట మండల భారతీయ జనతా పార్టీ కన్వీనర్ గా మండలంలోని వేలిజిపూర్ గ్రామానికి చెందిన దేశెట్టి శ్రీనివాస్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ గురువారం లేఖ లో పేర్కొన్నారు. దేశెట్టి శ్రీనివాస్ మండల,జిల్లా, కమిటీలో వివిధ పదవులను చేపట్టారు.గత పార్టీ అధ్యక్షులు గా కొత్తపెల్లి శ్రీనివాస్ రెడ్డి ని పార్టీ నుండీ సస్పెండ్ చేయగా, దేశెట్టి శ్రీనివాస్ ను కన్వీనర్ గా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కు దేశెట్టి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళశాల ప్రిన్సిపాల్ గా కే. దేవరాజ్

**సూర్య. ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గా కే. దేవరాజ్ బాధ్యతలు గురువారం స్వీకరించారు. ఇల్లంతకుంటలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తించిన రాజేశ్వరరావు బదిలీపై మానకొండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా వెళ్లాగా, భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న కె దేవరాజ్ బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా అధ్యాపకులు ప్రిన్సిపాల్ ని సన్మానించారు.

## జిల్లా లేబర్ అధికారిని కలిసిన ఐ ఎఫ్ టి యూ నాయకులు.

**సూర్య. ఇల్లంతకుంట**

రాజన్న సిరిసిల్ల జిల్లాలేబర్ నూతన అధికారి ని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు లచ్చయ్య గౌడ్,ఉమ్మడి జిల్లా ఇంచార్జి రాజలింగం,నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఏషిక మారుతి, తదితరులున్నారు.

## నిరుద్యోగులైన యువత రాజకీయాల్లో ముందుకు రావాలి

**సూర్య ముస్తాబాద్**



వచ్చే నెల జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పిటీసి ఎన్నికల్లో చదువుకున్న యువత నిరోద్యుగులుగా ఉండకూడదు,బాధితులుగా మిగలకూడదనీ, మసిపట్టిన ప్రజాస్వామ్యాన్ని మన చైతన్యంతో కడిగివేయాలి,అప్పుడే వేలు ముద్ర నాయకుల దోపిడీ అంతమవుతుందని, తరువాత తరాలకు భవిష్యత్తు ఉంటుందని,నిరుద్యోగులుగా మిగిలిన యువత స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసి రాజకీయ నాయకులు గా ఎదిగితే ప్రజలకు సరైన న్యాయము జరుగుతుందని బీజేపీ మండల కార్యదర్శి సౌల్లా క్రాంతి అన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య,వేములవాడ**



అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యేలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు వేములవాడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మహిళా ఎమ్మెల్యేలను చూడకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సరికాదని, సీఎం స్థానంలో ఉండి అలాంటి మాటలు మాట్లాడడం సిగ్గుచేటని వారు విమర్శించారు. తక్షణమే మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, గోలీ మహేష్, మారం కుమార్, సిరిగిరి చందు, ప్యాక్స్ చైర్మన్లు బండ నరసయ్య, రామ్మోహన్ రావు, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్, మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజు, చీటీ సంధ్యారాణి, బైరగొని రమేష్, మైలారం రాము, మంత సందీప్, లింగం రాకేష్, ప్రేమ్ చారి, రఫిక్, పర్వేజ్, సనుగుల మాజీ సర్పంచ్ లు కరుణాకర్, పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించాలి

**- ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీపతి సాయి తేజ**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



రాష్ట్రంలో మహిళలకు రక్షణ ఎక్కడని ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీపతి సాయి తేజ ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అనునిత్యం ఆడబిడ్డల పైన అత్యాచారాలు అఘాయిత్యాలు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. ఒక అత్యాచార సంఘటన మరువకముందే మరొక సంఘటన జరుగుతున్న ప్రభుత్వానికి కనీస భాధ్యత లేకపోవడం సోచనీయం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అత్యాచారులు జరిగిన విధంగానే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో మహిళలపై చిన్నారుల పైన అత్యాచారాలు జరుగుతున్న నిందితులను కఠినంగా శిక్షించి బాధిత మహిళలకు న్యాయం చేసిన దాఖలాలు లేవు. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలల నుంచి మొదలు పెట్టుకుంటే ప్రయాణికుల వరకు కూడా ఆడబిడ్డలకు రక్షణ లేదు. అనునిత్యం పాఠశాలల్లో, ఆర్టీసీ బస్సులలో, విద్యార్థినిలు ఉంటున్న వసతి గృహాలలో అనునిత్యం అత్యాచార ఘటనలు వెలువెత్తుతున్న ప్రభుత్వానికి మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు కూడా లేదు. ఈ దుర్ఘటనలకు పాల్పడడానికి ముఖ్య కారణం మద్యం, గంజాయి విచ్చలవిడిగా అందుబాటులో ఉండటం, వాటి మత్తులో పడి కళ్ళు మూసుకుపోయిన క్రూరమృగాలు పసిబిడ్డల నుంచి ముసలవ్వల వరకు అత్యాచారాలకు పాల్పడడం అత్యంత దుర్మార్గమైన పరిస్థితి. ఎలక్షన్ల ముందు ఓటు బ్యాంకు కోసం మహిళలకు మహాలక్ష్మి పథకంతో ఎర వేసి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి మహిళా భద్రత పట్ల సోయి లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. కేవలం సంఘటన జరిగినప్పుడు చర్యలు తీసుకోవాలని స్టేట్మెంట్ లు ఇవ్వడం తప్ప నిందితుల పైన ఎటువంటి కఠిన చర్యలు తీసుకొని కారణంగా ఇటువంటి అనేక సంఘటనలు పునరావృతం కావడానికి దారితీస్తుందని అన్నారు. అదేవిధంగా మద్యం, డ్రగ్స్ నిషేధించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. లేనియెడల ఏబీవీపీ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతుందని హెచ్చరించారు.

## క్రమశిక్షణ తో విధులు నిర్వహించండి

**-ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులను ఇటీవల జారీ చేయడం జరిగింది. అందులో 34 మంది అభ్యర్థులకు సెంటినరీ కాలనీ లోని ఎంవిటిసిలో శిక్షణ కొరకు ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని, సంస్థ ఇచ్చేటటువంటి శిక్షణను సద్వినియోగం చేసుకొని, ఉద్యోగంలో చేరిన తర్వాత క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని అన్నారు. అంతే కాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రత తో విధులు నిర్వహించాలని, ఎంవిటీసి శిక్షణ పూర్తయిన వెంటనే ఇచ్చిన గడువులోపు విధుల్లో చేరాలని అన్నారు. సింగరేణి సంస్థ లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించడానికి ప్రస్తుతం చాలా అవకాశాలు ఉన్నందున, దీనిని సద్వినియోగం చేసుకొని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల కోస మే కాకుండా వారి కుటుంబ సభ్యుల కోసం కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. కావున ప్రతి ఉద్యోగి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం బి.సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ కావ్రా రి మా రుతి, ఎంవిటిసి మేనేజర్ మల్లన్న, డివైఎస్ఈ శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ ఫలితమే ఎస్సీ వర్గీకరణ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల కఠోర ఉద్యమ ఫలితంగా నేడు ఎస్సీ వర్గీకరణ సాధించామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి సీట్లు పంచి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా అంబాల రాజేందర్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా ఆలు పెరగని పోరాటాలు చేసామని, అనేక నిర్బంధాలు, అనేక బలిదానాలు, వేలాదిమంది జైలు జీవితాలు గడుపుతూ ఉద్యమం కొనసాగించామన్నారు. నేడు సుప్రీంకోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం ప్రధాన న్యాయమూర్తి ఎస్సీ వర్గీకరణ తీర్పు న్యాయబద్ధమైనది అన్ని రాష్ట్రాలు వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును వెల్లడించడం సంతోషదాయకమన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండగా నిలబడ్డ అన్ని వర్గాల ప్రజలకు ప్రజాప్రతినిధులకు కవులకు కళాకారులకు ఎలక్ట్రానిక్, ప్రింటు మీడియా మిత్రులకు ఎమ్మార్పీఎస్ పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొండ్ర వివేక్ మాదిగ, పాల రాజేశం, దంతనపల్లి ధర్మయ్య, తాండ్ర మల్లయ్య, బోయిని సదానందం, దుర్గం మల్లేష్, సారయ్య, సదయ్య, దంతనపల్లి సంతోష్, రామస్వామి, మంథని సారయ్య, కృష్ణ, సతీష్, బిజెపి నాయకులు చిలువేరి సంపత్, చిర్లంచ తిరుపతి, సురేష్, గోవర్ధన్, రాజు, జిలకర రమేష్, మంథని రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి బస్టాండ్ చౌరస్తా లో సీఎం దిష్టిబొమ్మ బి ఆర్ ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. అసెంబ్లీలో బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు సబిత ఇంద్ర రెడ్డి , ఇతర మహిళ ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం , డిప్యూటీ సీఎం చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ పిలుపుమేరకు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశానుసారము పట్టణ శాఖ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దిష్టిబొమ్మ దగ్ధం చేయకుండా ఆపే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పట్టణ శాఖ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అని చూడకుండా మనం భారతదేశంలో ఎంతో గౌరవించే ఆడబిడ్డలను నిండు అసెంబ్లీలో అవమానపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి అదేవిధంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క బే షరతుగా క్షమాపణ చెప్పాలని బి ఆర్ ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయ కులు పాల్గొన్నారు. పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మున్సిపల్ కౌన్సి లర్లు రేవల్లి స్వామి, కనుకుర్తి కార్తీక్, కో ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, ఫహీం పార్టీ నాయకులు సయ్యద్ ముబీన్ఉద్దీన్ , వెన్నం రవీందర్, కాశి పాక వాసు, పల్లె మధు, నెత్తెట్ల సతీష్ , జావేద్, లవన్ కుమార్, కొంతం సురేష్, వైద శ్రీని వాస్, బైరం నటరాజ్, కమటం శ్రీధర్, ముత్యాల లక్ష్మణ్ గౌడ్, కేశవ రెడ్డి, ముబషీర్, అతిక్, మహబూబ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు..

## నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలి

**-జీఎంలు నరేంద్ర, కొప్పుల**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలని ఆర్జీ–3 జిఎం నరేంద్ర సుధాకరరావు, ఎపిఎ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆర్జీ–3, ఏపీఏ డివిజన్ ల జూలై నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను ఒక ప్రకటనలో తెలిపారు. జూలై నెలలో ఆర్జీ–3 ఏరియాకు నిర్దేశించిన 4.19 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 4.08 లక్షల టన్నులు అనగా 97 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, నిర్దేశించిన 38.80 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను 21.80 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 57 శాతం ఓ.బి(మట్టి) వెలికి తీయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా 5.83 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఎపిఎ జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాకు జూలై నెల కు నిర్దేశించిన 0.18 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.52 లక్షల టన్నులు అనగా 292 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, 0.59 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలు

**సూర్య, రాయికల్**



ఆషాడ మాసం సందర్భంగా రాయికల్ మెప్మా ఆధ్వర్యంలో గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు.మెప్మా సిబ్బంది అంతా ఒకచోట చేరి,అమ్మవారిని అందంగా అలంకరించి, అమ్మవారి పూజ చేసి, గోరింటాకును నూరి, ఒకరికొకరు చేతులకు మైదాకును పెట్టుకున్నారు. ఈ సందర్భంగా మహిళ సంఘం నాయకురాలు మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం మన సంస్కృతి, సంప్రదాయమని, ప్రతి ఆడపడుచు గోరింటాకు పెట్టుకోవాలని, దీనివల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ వచ్చి అమ్మవారికి కొబ్బరికాయ కొట్టి పూజించారు.ఈ కార్యక్రమంలో టిఎంసి శరణ్య,మెప్మా ఆర్పీలు,మున్సిపల్ మేనేజర్ వెంకటి, మున్సిపల్ సిబ్బంది ప్రత్యూష, అశ్విని, సుజాత, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సింగరేణి బాధిత రైతులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బుధవారంపేట గ్రామానికి చెందిన భూములను సేకరించిన విషయంలో బాధిత రైతులు సింగరేణి యాజమాన్యంపై పట్టు వీడకుండా న్యాయ పోరాటం కొనసాగిస్తూనే ఉన్నారు. తమతో సంబంధం లేకుండానే భూ సేకరణ జరిపి నష్టపరిహారం ఓ బ్యాంకులో జమ చేసి తీరని అన్యాయం చేశారని గతంలోనే రైతులు హైకోర్టును ఆశ్రయించారు. గ్రామ సభలు ఏర్పాటు చేయకుండా తమ నిర్ణయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించిన తీరు వల్ల తాము నష్టపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. చివరకు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే రెవెన్యూ అధికారులు కూడా పట్టాదారుల కాలంలో సింగరేణి సంస్థను యాజమాన్యంగా చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం, రెవెన్యూ అధికారులు తీసుకున్న ఈ నిర్ణయం వల్ల తమకు ప్రభుత్వం అందించే పథకాలు అందడం లేదని, అలాగే పరిహారం కూడా తమ చేతికి రాలేదని హైకోర్టుకు విన్నవించారు. దీంతో గతంలోనే హైకోర్టు కూడా రెవెన్యూ రికార్డుల్లో రైతుల పేర్లు చేర్చాలని, ప్రభుత్వ పథకాలు అందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే ఇప్పటి వరకు తమ పేర్లను రికార్డుల్లో చేర్చకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని గ్రామానికి చెందిన బుద్ధార్థి బుచ్చయ్య తో పాటు పలువురు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. అడ్వకేట్ పొనంపల్లి రవి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయగా గురువారం సింగిల్ బెంచ్ ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా రైతుల సమస్యను విన్న హైకోర్టు రైతుల పేర్లు రికార్డుల్లో ఎందుకు చేర్చలేదని ప్రశ్నించింది. పరిహారం అందక పోవడంతో పాటు పట్టాదారులుగా గుర్తించకపోవడం వల్ల రైతు బంధు, రైతు బీమా, సీఎం కిసాన్, క్రాప్ లోన్స్ వంటి సంక్షేమాన్ని అందుకోలేక పోతున్నారని కూడా ఆ పిటిషన్ లో రైతులు వివరించారు. ఈ విషయంపై నాలుగు వారాల్లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. లేనట్టయితే రిట్ పిటిషన్ ను అనుమతించి ప్రభుత్వానికి జరిమానా విధించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

## శంకరపట్నం నూతన తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరణ బత్తుల భాస్కర్

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలం నూతన తాసిల్దార్ గా బత్తుల భాస్కర్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామడుగు మండలంలో విధులు నిర్వహించిన బత్తుల భాస్కర్ సాధారణ బదిలీపై శంకరపట్నం ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించారు శంకరపట్నం మండల ఎమ్మార్వో గా విధులు నిర్వహించిన జోగిని పల్లి అనుపమ రావు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి ఏ ఓ గా డివిజన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా హుజురాబాద్ కు బదిలీపై వెళ్లారు. నూతన తాసిల్దార్ కు డిప్యూటీ తాసిల్దార్ బండి రమేష్ బాబు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు ప్రత్యూష, శ్రీనివాస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.